www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY
# వెలుతురు
తెలుగు దినపత్రిక
శనివారం 4 జనవరి 2025
సంపుటి :06 సంచిక : 217 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH



## భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే సేవలు నేటి మహిళలకు ఆదర్శం

- బిజెపి ఎంపి నగేష్, ఎమ్మెల్యే లు పాయల్ శంకర్. పాల్వాయి హరిబాబు

2 లో..



### మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా
## సావిత్రి పూలే జయంతి
### - సీఎం రేవంత్ రెడ్డి

2 లో..

( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 3:**
సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్ సిఎం నివాసంలో ఆ మహనీయురాలి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో

## మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

- రాష్ట్రాలకు సుప్రీం కీలక ఆదేశాలు

**న్యూఢిల్లీ,జనవరి3( వెలుతురు):**
వైద్య కళాశాలల్లో మెడికల్ సీట్లు ఖాళీగా ఉండటానికి వీల్లేదని ,మెడికల్ సీట్లకు సంబంధించి సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వాలతో సహా ఇతర భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపి చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీనిపై ఏర్పాటు చేసిన కమిటీ సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. వైద్య విద్యకు సంబంధించి సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో దాదాపు వెయ్యికి పైగా సీట్లు ఖాళీగా ఉండటంపై ఏప్రిల్

2 లో..



### ఐఐటి లు విద్యా సంస్థలు మాత్రమే కాదు
## దేశ నిర్మాణానికి వేదికలు

- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 3:**
ఐఐటీ హైదరాబాద్ లో శుక్ర వారం నిర్వహించిన హైదరాబాద్– ఆస్ట్రేలియా ఇండియా క్రిటికల్ మినరల్స్ రీసెర్చ్ హబ్ వర్క్ షాప్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐఐటీలు కేవలం విద్యాసంస్థలు మాత్రమే కాదు దేశ నిర్మాణానికి వేదికలు అని భట్టి విక్రమార్క

2 లో..

## మహా నగర మంచినీటి సరఫరాకు ప్రణాళికలను రూపొందించండి

- ముఖ్య మంత్రి అధ్యక్షతన జరిగిన తొలి హైదరాబాద్ జల మండలి బోర్డు సమావేశం
- దీర్ఘ కాలిక చర్చలను నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన అధికారులు

*2050 నాటికి పెరిగే జనాభా అవసరాలకు తగినట్టుగా హైదరాబాద్ మహానగర మంచినీటి సరఫరాకు మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి అధ్యక్షతన హైదరాబాద్ జలమండలి బోర్డు తొలి సమావేశం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో జరిగింది.*



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 3:**
తాగునీటితో పాటు భవిష్యత్తు అవసరాలకు తగినట్టుగా సివరేజీ ప్రణాళికను రూపొందించడంలో ఏజెన్సీలు, కన్సల్టెన్సీలతో అధ్యయనం చేయించాలని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్ మహానగరంలో జనాభాకు సరిపడే విధంగా తాగునీటి సరఫరా చేస్తున్నామని, నీటి సరఫరాకు నగరంలో మొత్తం 9.800 కిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లతో నీటి సరఫరా చేస్తున్నట్టు సమావేశంలో అధికారులు వివరించారు. నగరానికి మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి నీటి సరఫరా జరుగుతుండగా, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తరలించి ఉస్మాన్‌సాగర్ , హిమాయత్‌సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది.హైదరాబాద్ తాగునీటి అవసరాలకు సంబంధించి

2 లో..



### దశాబ్దాల సమస్యకు త్వరలో
## శాశ్వత పరిష్కారం

- జూలై 15 లోగా మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి కావలసిందే
- రిటైనింగ్ వాల్ భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి
- ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఏడు రోజులలో నివేదిక అందించాలి
- రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

2 లో..

ఖమ్మం వెలుతురు జనవరి 03: దశాబ్దాల నుండి ఖమ్మం పాలేరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు

### యూనిసెఫ్ సహకారంతో ప్రతి పాఠశాలలో
## ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ల ఏర్పాటు

**- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

- ఈ సంవత్సరం 500 - 1000 ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల్లో ఏర్పాటు చేస్తాం
- ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ట్రాఫిక్ రూల్స్ నేర్పాలి
- ట్రాఫిక్ రూల్స్ పై సిలబస్ లో పాఠ్యాంశంగా చేర్చేలా క్యాబినెట్ మాట్లాడుతాం
- రోడ్డు నిబంధనలు ఉల్లంఘించిన వారి లైసెన్సులు రద్దు చేస్తాం - అయినా అలాగే చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం
- రోడ్డు భద్రత పై ప్రతి ఒక్కరూ ఇంకో ముగ్గురికి అవగాహన కల్పించాలి



(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 3:**
చిన్నప్పటినుండే ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించేందుకు యూనిసెఫ్ సహకారంతో ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లను ఏర్పాటు చేస్తున్నట్లు రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను ఆయన ప్రారంభించారు. మంత్రి తొలుత పాఠశాల విద్యార్థులతో కలసి రోడ్డు భద్రతపై ప్లకార్డులతో రోడ్డు భద్రత అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం రోడ్డు ప్రమాదం నివారిద్దాం పోస్టర్, పాంప్లెట్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి

2 లో..

### ఇది ప్రజాప్రభుత్వం కాదు..
## కోతల ప్రభుత్వం

- రైతు భరోసాపై మరోమారు మోసం చేసే యత్నం
- మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి3( వెలుతురు):**
ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. ప్రజలను మోసం చేసే ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం కాదు మాటల ప్రభుత్వం, కోతల ప్రభుత్వమని మండిపడ్డారు. రైతు భరోసా లో కోతలు పెట్టే కుట్రలు చేస్తున్నారని ఆయన అన్నారు. రైతులు, రైతు కూలీలు, కౌలు రైతులు ఎందరు ప్రభుత్వం దగ్గర డేటా ఉందని, దద్దమ్మ ప్రభుత్వం రైతుల నుండి దరఖాస్తులు ఎందుకు అని ఆయన ప్రశ్నించారు. ఫసల్ భీమా ఊసే లేదు.. రైతు భరోసా కింద ఒక్క

2 లో..



## కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవు

- హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తీస్తున్నారు
- ఎంపి ఈటల రాజేందర్

2 లో..

(రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 3:**
30 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపించిన మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల. రాజేందర్ శుక్ర వారం ఆయన మీడియాతో మాట్లాడారు.50 కాలనీల ప్రజలకు ఊరట కల్పించేందుకు ఎల్ బి నగర్ నియోజకవర్గం, హయత్ నగర్

### నాలెడ్జ్ ఎకానమీలో
## ఉన్నత స్థితికి ఎదగాలి

- ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలి
- హెచ్ఐసీసీ వేదికగా ప్రపంచ తెలుగు సమాఖ్య వేడుకలు
- జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన చంద్రబాబు

2 లో..



## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ

**హైదరాబాద్,జనవరి3( వెలుతురు):**
ఫార్ములా ఈ-రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో ఈ నెల 6న ఉదయం పది గంటలకు విచారణకు హాజరు కావాలని ఏసీబీ నోటీసుల్లో పేర్కొంది. అంటే వచ్చే సోమవారం కేటీఆర్ విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. ఇటీవల దాన కిశోర్ ను ఏడు గంటల పాటు విచారించిన ఏసీబీ పలు వివరాలను తీసుకుంది. దాన కిశోర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తును ముందుకు తీసుకువెళుతోంది. ఈ క్రమంలోనే కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

## జర్నలిస్టు మిత్రులకు విజ్ఞప్తి

- గ్రేటర్ హైదరాబాద్‌లోని జర్నలిస్ట్‌లకు మాత్రమే

**హైదరాబాద్ వెలుతురు జనవరి 03:**
హైదరాబాద్ పరిధిలోని బండ్లగుడ, పోచారం. గాజుల రామారం, జవహర్ నగర్ లో రాజీవ్ స్వగృహ కార్పోరేషన్ నిర్మించిన ఫ్లాట్లును జర్నలిస్ట్‌లు స్వయంగా చూసుకొని ఎంచుకొని తమకు కావలసిన ఫ్లాట్‌ను ఎంచుకొని ఓపెన్ ఆక్షన్‌లో పాల్గొనగలరు) బండ్లగుడ, పోచారం. గాజుల రామారం, జవహర్ నగర్ లో రాజీవ్ స్వగృహ కార్పోరేషన్ నిర్మించిన ఫ్లాట్లును ఓపెన్ ఆక్షన్ ద్వారా విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వం నిర్ణయించే కనీసధరకు కొనుగోలు చేసుకోవడానికి ఆసక్తి గల గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జర్నలిస్ట్‌లు ఈ నాలుగు ప్రాంతాలలోని ఫ్లాట్‌లను స్వయంగా చూసుకొని , ఎంపిక చేసుకొని ఈనెల 5వ తేదీలోగా తమ పేర్లను వాట్సాప్ ద్వారా నెం. 7702003518 కు పంపగలరు. మరిన్ని వివరాలకు ఇదే నెంబరులో సంప్రదించగలరు. ౧ ఎం. రమేష్, పిఆర్వో. సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారు. తెలంగాణ ప్రభుత్వం. హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి..)

### మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా

# సావిత్రి పూలే జయంతి

ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ , ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి , అనిరుధ్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్ని సావిత్రీ బాయి చిత్రపటానికి నివాళులు అర్పించారు. సావిత్రిబాయి పూలే జయంతిని 'మహిళా ఉపాధ్యాయ దినోత్సవం'గా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నదని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు, సావిత్రి బాయ్ పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని సిఎం అన్నారు, బడుగుల జీవితాల్లో వెలుగులు నింపాలని ఆమె విద్యా రంగానికి చేసిన సేవలను కొనియాడారు,

## భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే సేవలు నేటి మహిళలకు ఆదర్శం

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 03:**
సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం రోజున ఆదిలాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు జి నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్. పాల్వాయి హరిబాబు గారి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే సేవలు నేటి మహిళలకు ఆదర్శప్రాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానంద్, బిజెపి రాష్ట్ర నాయకురాలు మాజీ జడ్పీ చైర్మన్ సుహాసిని రెడ్డి, నాయకులు మాజీ జెడ్పిటిసి ముస్తాపురే అశోక్, ఆదినాథ్ , రమేష్. మయూర్ చంద్ర. రాకేష్. తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## మెడికల్ సీట్లు ఖాళీగా ఉండడానికి వీల్లేదు

2023లో సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఓ వైపు సూపర్ స్పెషాలిటీ విభాగాల్లో వైద్యుల కొరత ఉండటం, మరోవైపు ఇలా సీట్లు మిగిలిపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో చర్యలు చేపట్టిన కేంద్ర ప్రభుత్వం.. ఈ అంశంపై అధ్యయనం చేసేందుకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాలు, ప్రైవేటు మెడికల్ కాలేజీల ప్రతినిధులతో ఓ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీ తాజాగా కొన్ని సిఫార్సులు చేయడంతో ఇదే విషయాన్ని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం తెలియజేసింది. ఈ అంశానికి సంబంధించిన పిటిషన్‌ను నేడు విచారించిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీం ధర్మాసనం.. మెడికల్ సీట్లు ఖాళీగా ఉండకూడదని స్పష్టం చేసింది. వివిధ భాగస్వామ్య పక్షాలతో సమావేశం ఏర్పాటు చేసి, ఆ తర్వాత ఓ కచ్చితమైన ప్రతిపాదనతో వస్తే బాగుంటుందని అభిప్రాయపడింది. ఈ మేరకు కేంద్రాన్ని ఆదేశించిన న్యాయస్థానం.. మూడు నెలల్లో పూర్తి చేయాలని పేర్కొంటూ తదుపరి విచారణ ఏప్రిల్‌లో చేపడతామని తెలిపింది.

### ఐఐటి లు విద్యా సంస్థలు మాత్రమే కాదు

# దేశ నిర్మాణానికి వేదికలు

తెలిపారు,ఐఐటి హైదరాబాదులో ఇప్పటివరకు 11,500 పరిశోధన ప్రచురణలు, 320 పైగా పేటెంట్లు మరియు స్టార్టప్ ల ద్వారా 1500 కోట్ల ఆదాయాన్ని ఆర్జించడం గొప్ప మార్పుగా మేము చూస్తున్నామని ఆయన చెప్పారు,తెలంగాణలో క్లిష్టమైన ఖనిజాలను వెలికి తీసేందుకు సమర్థవంతమైన మార్గాలు కనుగొనడం, స్థిరమైన మైనింగ్ పద్ధతులు అవసరమని మేము గుర్తించామమని భట్టి విక్రమార్క చెప్పారు,2030 నాటికి 20 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయబోతున్నామని ఆయన తెలిపారు,గ్రీన్ ఎనర్జీ, స్థిరమైన టెక్నాలజీ, శాస్త్రీయ ఆవిష్కరణలలో దేశంలో మొదటి స్థానంలో నిలిచేందుకు తెలంగాణ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు, ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా దేశం ప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు,

### ఇది ప్రజాప్రభుత్వం కాదు.. కోతల ప్రభుత్వం

రూపాయి కూడా ఇవ్వలేదని కిషన్ రెడ్డి విమర్శించారు. రైతుల మీద అక్రమ కేసులు పెట్టి? రైతులకు సంకెళ్లు వేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని, అప్పుడు బీఆర్ఎస్ రైతులకు సంకెళ్లు వేస్తే ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు వేస్తుంది సంకెళ్ళు అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు అండగా ఉందని, నవంబర్ 30 న నాలుగో విడత రుణమాఫీ చేస్తున్నట్టు రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు కిషన్ రెడ్డి. ఆ డబ్బులు ఇంకా రైతుల అకౌంట్ లలో చేరలేదని, ఇంకా నాలుగు సంవత్సరాలు అయిన రుణమాఫీ కాదని ఆయన సెటైర్లు వేశారు. కనీస మద్దతు ధర కొన్ని పంటల మీద 80 శాతం మోడీ ప్రభుత్వం పెంచిందని, కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తున్నా.. ధాన్యం కొనుగోలు లో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందింది? ఇది నేరపూరిత చర్య అని కిషన్ రెడ్డి ఆరోపించారు. ప్రైవేట్ రైస్ మిల్లర్ లతో ఒప్పందం కుదుర్చుకుని రైతులకు అన్యాయం చేస్తుందని, రైతు వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందన్నారు. ఈ ప్రభుత్వానికి అధికారుల మీద అజమాయిషీ లేదా అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులు ఉండవు

కొలను శివారెడ్డి నగర్ నుండి మదర్ డైరీ మధ్యలో డ్రైనేజీ లింక్ లేకపోవడం వల్ల చాల కాలంగా ప్రజలు ఇబ్బందులుఉండడంతో జేసిపి తెప్పించి దగ్గర ఉండి అడ్డుగా ఉన్న గోడ కూలగొట్టించి డ్రైనేజీ లింక్ కలిపించిన మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ దీంతో స్థానిక ప్రజలు హర్షం ప్రకటించారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూశివారు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు లేక అస్తవ్యతంగా ఉన్నాయన్నారు, బిల్లులు రావడంలేదని కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదన్నారు, కోటి జనాభా ఉన్న ఈ నగరం ఇంత దారుణ దుస్థితిలో ఉంది. గతంతో టెండర్లు అయిన పనుల బిల్లులు చెల్లించి తక్షణమే ఆ పనులు పూర్తిచేయాలి. రోడ్లు తవ్వి అస్తవ్యస్తంగా ఉన్నాయని రాజేందర్ ఆరోపించారు, జిఎంసీ లో పని చేస్తున్న వారికి ఆరు నెలల వరకు బ్యాంక్ అప్పు ఇప్పిస్తామని చెప్తున్నారట. ఇది నగర అభివృద్ధికి తిరోగమనం. ఈ పద్ధతి తప్పు. పరువు పోతుంది. ఈ పద్ధతి వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన సూచించారు ,కాంట్రాక్టర్ల మీటింగ్ పెట్టీ వారికి బిల్లులు వస్తాయనే విశ్వాసం కలిపించండి అప్పుడే పనులు చేయగలుగుతారు. జీఎంసీ ను నిర్వీర్యం చేయవద్దు. మేయర్ పార్టీ మారిన తరువాత చర్చలే లేవు.గ్రూపులుగా విడిపోయారు.పాలకమండలి ప్రజల సమస్యలమీద చర్చించిన పాపానపోలేదు.అభివృద్ధికి నిధులు ఇవ్వకపోతే ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులుండవు. హైదరాబాద్ ఇన్చార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు జీఎంసీ పరిధిలో ఉన్న దీర్ఘకాలిక సమస్యల మీద సమావేశం పెట్టి పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు,ఎల్బీ నగర్ నుండి మల్కపూర్ వరకు నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయి. గోడలు కట్టి ఆర్ ఓ బి లు నిర్మిస్తే రెండు వైపులామూసుకుపోతుందనీ నేను రిప్రసెంట్ చేసా.హయత్ నగర్ దగ్గర ఒప్పుకున్నారు. కానీ పనామా దగ్గర ఇంకా క్లారిటీ రాలేదని ఈటల చెప్పారు,కాలనీ డ్రైనేజీలు ఇరవై ఏళ్ళు అయినా పూర్తి చేయలేదు. ఈరోజు ఆ సమస్య పరిష్కరించి వచ్చా.కొత్తగా ఏర్పడ్డ కాలనీలలో తాగునీరు, లైట్లు, డ్రైనేజీ, రోడ్లు వెంటనే నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు,ఇల్లు కట్టుకునేటప్పుడు రకరకాల చార్జీల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారు కానీ కనీస వసతులు కల్పించడం లేదు. కాస్మోపాలిటన్ సిటీ అని చెప్తున్నా మీరు హైదరాబాదు నుండి పుట్టగతులు ఉండవని ఈటల రాజేందర్ అన్నారు, పాత పోచంపల్లి రోడ్డు రాష్ట్రఅటవీశాఖ, కేంద్రఅటవీశాఖ గోడ పెట్టడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వ్యక్తిగతంగా పరిశీలించాను ఆ శాఖల వారితో మాట్లాడి సమన్వయం చేసి దానిని కూడా పరిస్కరిస్తామని ఎంపి ఈటల రాజేందర్ తెలిపారు,ఎల్బీ నగర్ నియోజకవర్గంలో గొప్ప మెజారిటీతో గెలిపించారు. ఈ ప్రాంత ప్రజల సమస్య పరిష్కారమే నా నిరంతర ఎజెండా. వందల సార్లు వచ్చా. మా కార్పొరేటర్లు నేను మీకు అండగా ఉంటానని ఈటల చెప్పారు, శుక్ర వారం కాలనీల పర్యటనలో బీజేపీ నాయకులు రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహా రెడ్డి, నవ జీవన్ రెడ్డి, అరుణ సురేందర్ యాదవ్, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, జీఎం శ్రీనివాస్ రెడ్డి, ఏ జి ఎం లు మాధవి, రాజగోపాల్, ఏ ఈ రాజు, బానుక మల్లికార్జున్, శ్రీనివాస్ రెడ్డి వివిధ కాలనీల అధ్యక్షులు, పలువురు నాయకులు పాల్గొన్నారు,

# మహా నగర మంచినీటి సరఫరాకు ప్రణాళికలను రూపొందించండి

(మొదటి పేజీ తరువాయి..)
కన్సల్టెన్సీ ఇచ్చిన నివేదిక ఆధారంగా నీటి లభ్యత, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే గోదావరి ఫేజ్-2 తాగునీటి సరఫరా ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయించారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తరలించేలా మార్పులకు ఆమోదం తెలిపారు. హైదరాబాద్ జలమండలి ఆదాయ వ్యయాల నివేదికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించగా, జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అందుకు అనుసరించాల్సిన విధానాలను అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. జలమండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమకూర్చుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్లు తయారు చేయించాలని చెప్పారు. నగరంలో పలు ప్రాంతాలకు మంజీరా ద్వారా 1965 నుంచి నీటిని సరఫరా చేస్తున్న



పైపులైన్లకు కాలం చెల్లిన నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### యూనిసెఫ్ సహకారంతో ప్రతి పాఠశాలలో

# ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ల ఏర్పాటు




మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను ఈరోజు నుండి జనవరి 31 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో ప్రమాదాలు నివారించడానికి ప్రజలందరికీ రోడ్డు భద్రత పై అవగాహన కల్పించాడానికి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణలో రవాణా శాఖ, పోలీస్ శాఖ విద్యాశాఖ అన్ని శాఖలు ఈ కార్యక్రమాన్నిరోడ్డు భద్రతపై అవగాహన చేసుకొని అమలు చేయాలని అలాగే ప్రజలను చైతన్యవంతులను చేసి సామాజికంగా ముందుకు వెళ్లాలని అన్నారు. ఏ కార్యక్రమమైనా చిన్నప్పుడు నేర్చుకున్నది పెద్దయిన తర్వాత ఉపయోగపడుతుందని ఆ ఉద్దేశంతోనే చిన్నతనం నుండి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించేందుకు ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో యూనిసెఫ్ వారి సహకారంతో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.ఈ సంవత్సరం 500 నుంచి 1000 పాఠశాలల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జనవరి 7న జాతీయ రోడ్డు రవాణా శాఖ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి చే జాతీయ రవాణా సమావేశం జరుగుతుందని ఆయన తెలిపారు. ట్రాఫిక్ రూల్స్ ను బ్రేక్ చేస్తే కఠిన చర్యలు ఉంటాయని ఇప్పటివరకు 7000 మందిపై కేసులు నమోదు చేశామని తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘనలు చేసిన వారి లైసెన్సులను రద్దు చేస్తామని, అయినా అలాగే చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు, పాటించాలని, ప్రతి ఒక్కరూ వేరే ముగ్గురికి ట్రాఫిక్ నిబంధన గురించి చెప్పాలని అన్నారు. అనంతరం ఎలక్ట్రికల్ స్టేషను మంత్రి ప్రారంభించారు,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ చిన్నపిల్లల నుండి పెద్ద వాళ్ల వరకు రోడ్డు భద్రత పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. దేశంలో ప్రతి గంటకి 20 మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారని ఈ విషయమై ప్రతి ఒక్కరిని చైతన్య పాఠశాలని అన్నారు. రోడ్ సేఫ్టీ అది ఒక్కరి బాధ్యత అని పోలీసులు ఉన్న లేకున్నాట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. చిన్నప్పటి నుండే ట్రాఫిక్ పై అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులను ఏర్పాటు చేసి పిల్లలకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వ ప్రసాద్, జాయింట్ కమిషనర్లు రమేష్, మామిళ్ల చంద్రశేఖర్ గౌడ్, రవాణా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు,

## నాలెడ్జ్ ఎకానమీలో ఉన్నత స్థితికి ఎదగాలి

**హైదరాబాద్,జనవరి3 :**
నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు మరింత ఉన్నత స్థితికి ఎదగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఏఐ, డీప్ టెక్నాలజీని తెలుగువాళ్లు అందిపుచ్చుకోవాలన్నారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా ఏర్పాటు చేసిన ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలను చంద్రబాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్టీఆర్ చేతుల మీదుగా తొలిసారి ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. 'అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకు..శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకు ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒక్కటే.. అదే తెలుగుజాతి. తెలంగాణ, ఏపీ, ఆస్ట్రేలియా, అమెరికా.. ప్రపంచ నలుమూలల నుంచి ఇక్కడకు వచ్చారు. వివిధ దేశాల సమాఖ్యల అధ్యక్షులు ఇక్కడకు వచ్చారు. నా జీవితంలో ఇది ఎంతో సంతోషకరమైన రోజు. ప్రతి రెండేళ్లకు ఒకసారి ఈ ఉత్సవాలు నిర్వహించుకుంటున్నాం. తెలుగు భాష, సంప్రదాయాలు, సంస్కృతిపై ఇష్టం, గౌరవంతో ప్రపంచ నలుమూలల నుంచి ఈ కార్యక్రమానికి వచ్చారు. నిజం చెప్పాలంటే.. ఏపీ, తెలంగాణలో ఉండే తెలుగువారికంటే భాష, సంప్రదాయాలను కాపాడేది విదేశాల్లో ఉండే తెలుగువారేనని అన్నారు. 'ఏం చేయాలన్నా ఒక దూరదృష్టి ఉండాలి. ఒక నిర్దుష్టమైన ఆలోచన ఉండాలి. భవిష్యత్‌లో జరగబోయే విషయాలను మనం ముందుగానే ఆలోచించాలి. తగిన విధంగా ముందుకు వెళ్లగలిగితే ఏదైనా సాధ్యమే. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ. 25 సంవత్సరాల్లో ఇది సాధ్యమైంది. తెలుగువారు ఎక్కడున్నా రాణిస్తున్నారు. 1996లో ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. ఐటీ తిండి పెడుతుందా అని అప్పట్లో ఎంతో మంది హేళన చేశారు. సెల్‌ఫోన్లు ప్రమోట్ చేస్తే.. ఏమన్నా ఉపయోగమా? అని ప్రశ్నించారు. కానీ ఈరోజు నాలెడ్జ్ ఎకానమీలో తెలుగువారు దూసుకెళ్తున్నారు. ఐటీలో రాణిస్తున్నవారు తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులు పెట్టాలి. ఆనాడు తెదేపా ప్రభుత్వం వేసిన పునాది కారణంగానే ఇక్కడ ఆదాయం పెరిగింది. చదువు, సంపద, జనాభాకు అవినాభావ సంబంధం ఉంటుంది. కొన్ని దేశాల్లో జనాభా రేటు తగ్గిపోతోంది. జపాన్, జర్మనీ దేశాలు భారతీయుల వైపు చూస్తున్నాయన్నారు. 'దేశ విదేశాల్లో తెలుగువారు గొప్పగా రాణిస్తున్నారు. తెలుగువారు ఎక్కడున్నా పరస్పరం సహకరించుకోవాలి. ఐక్యంగా ఉండి ఉన్నత స్థానాలకు ఎదగాలి. ఏ ఏ రంగాల్లో అవకాశాలు ఉన్నాయో తెలుగువారికి బాగా తెలుసు. విజన్ 2047తో ముందుకెళ్తున్నాం. 2047 నాటికి మనం ప్రపంచంలోనే మొదటి, రెండో స్థానంలో ఉంటాం. చిన్న ఆలోచనతో అనేక మంది తెలుగువారు కోటీశ్వరులు అయ్యారు. చిన్న ఆలోచనతో ర్యాపిడోను స్థాపించి గొప్పగా రాణించారు. కో-వర్కింగ్ స్పేస్ ద్వారా వేలమందికి ఉపాధి కల్పిస్తున్నారు. వినూత్నంగా ఆలోచిస్తే మరింత రాణిస్తారు.

# దశాబ్దాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

మరో ఏడు నెలల్లోగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీ తీరం వెంబడి రూ.690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్‌వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 15 వ తేదీలోగా ఎట్టి పరిస్థితులలోనూ పనులను పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రివర్యులు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి 234 ఎకరాల భూమి అవసరం ఉండగా 64 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉండగా 170 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని వెంటనే ఈ భూములను సేకరించడానికి యజమానులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన భూసేకరణ జరపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మున్నేరు వాగు పొంగి పొర్లడం వల్ల ఖమ్మం, పాలేరు నియోజకవర్గం ప్రజలు తరచూ వరద సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి పరిస్థితిని నియంత్రించడానికి రిటర్నింగ్ వాల్ నిర్మాణం ఒకటే పరిష్కారం అని అన్నారు. రిటైనింగ్ వాల్ డిజైన్ చేసే సమయంలో చెక్ డ్యాం ప్రవాహం పరిగణలోకి తీసుకున్నారా, నగరంలోని క్యాచ్ మెంట్ ఏరియా నుంచి వచ్చే వరద అంచనా ఎంత వంటి వివరాలను ఈ సందర్భంగా మంత్రి గారు ఆరా తీశారు. ప్రతి నెల రెండు రోజులు ఈ పనులను తనిఖీ చేయడం జరుగుతుందని, ప్రతి రోజూ ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఫీల్డ్



లెవల్లో ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు పనుల పురోగతి వివరాలు వాట్సాప్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. మున్నేరు నది ఎఫ్.ఎస్.టి. వివరాలు తెలుసుకున్న మంత్రి, గత సెప్టెంబర్ లో వచ్చిన విధంగా భారీ వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే రెండు రోజులలో పూర్తి చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ కు తెలిపారు. ఎన్.ఎస్.పి. సంబంధించిన భూములు, ఖమ్మం అర్బన్ లోని భూములు ఎంత సేకరించాలి, దానికి నిర్దేశించుకున్న ప్రణాళిక ఇటువంటి పూర్తి వివరాలు నివేదికలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు. మున్నేరు నది బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాల వివరాలు, ఖమ్మం అర్బన్ పరిధిలో ప్రభుత్వ భూములలో జరిగిన ఆక్రమణలకు సంబంధించి వారం రోజులలో పూర్తి నివేదిక అందించాలని రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు. భూ సేకరణ కోసం సంబంధిత రైతులతో సంప్రదింపులు జరిపేందుకు నిపుణుల కమిటీ నియమించుకోవాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చూడాలని అన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వేలో ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములుగా క్రింది స్థాయి సిబ్బంది ఎక్కడైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడ ఎటువంటి అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో మున్నేరు నది వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, నిధులపై ప్రణాళిక తయారు చేశామని అన్నారు. గతంలో ఎన్నడు మున్నేరు నది వద్ద లక్షా 70 వేల క్యూసెక్కుల మించి వరద రాలేదని, సెప్టెంబర్ 2024 లో మాత్రం 3 లక్షల 12 వేల క్యూసెక్కులకు పైగా వరద వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని 3 లక్షల 50 వేల క్యూసెక్కుల ప్రవాహం సామర్థ్యం, 15 మీటర్ల ఎత్తు , 6 మీటర్ల వెడల్పుతో రూరల్, అర్బన్ ప్రాంతంలో 8.5 కిలోమీటర్ల చొప్పున 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ కొరకు శాస్త్రీయంగా తయారు చేశామని అన్నారు. రిటైనింగ్ వాల్ సంబంధించి 234 ఎకరాల 20 గుంటల భూసేకరణలో ప్రభుత్వ భూమి 60 ఎకరాలు 31 గుంటలు ఉందని, ప్రైవేట్ భూముల 173 ఎకరాల 29 గుంటల భూమి ఉందని, 28 నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి కేటీఆర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రోజా దేవి రంగారావు..



**కూకట్ పల్లి జనవరి 3 వెలుతురు:**
నూతన సంవత్సరం సందర్భంగా బిఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్ ) ని వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని, సుఖశాంతులతో జీవించాలని కేటీఆర్ ఆకాంక్షించారని కార్పొరేటర్ పేర్కొన్నారు.

## గడ్డం రంజిత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన దొడ్ల రామకృష్ణ గౌడ్..



**కూకట్ పల్లి జనవరి 3 వెలుతురు:**
నూతన సంవత్సరం సందర్భంగా మాజీ ఎం.పి గడ్డం రంజిత్ రెడ్డి ని యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, ప్రదీప్ రెడ్డి లు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సావిత్రిబాయి పూలే ను నేటి సమాజం స్ఫూర్తిగా తీసుకోవాలి..

- కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి...



**కూకట్ పల్లి జనవరి 3 వెలుతురు:**
సావిత్రిబాయి పూలే జీవితాన్ని నేటి సమాజం ఆదర్శంగా తీసుకొని అభివృద్ధి పథంలో పయనించాలని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శుక్రవారం తన కార్యాలయంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలోని మొదటి మహిళ ఉపాధ్యాయుల్లో సావిత్రిబాయి పూలే ఒకరని, ఆమె గొప్ప సంఘ సంస్కర్త, కవి అన్నారు. ఆమె భారత దేశ స్త్రీవాద ఉద్యమానికి మార్గదర్శకురాలిగా పరిగణించబడుతుందని గుర్తు చేశారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని కులమాతాబేధాలు లేకుండా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని ఆధునిక విద్య ద్వారా స్త్రీ విముక్తికి సాధ్యపడుతున్నదని సావిత్రిబాయి పూలే తన జీవితాంతం ప్రజల కోసమే బ్రతికారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరావు, మేకల మైకల్, డివిజన్ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, రేష్మ, బాబురావు, నసీరుద్దీన్, కిరణ్ నాయుడు, గిరి నాయుడు, రాజేందర్, శ్రీధర్ చారి, పిడికిటి గోపాల్ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన యుగంధర్ రెడ్డి...



**కూకట్ పల్లి జనవరి 3 వెలుతురు:**
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను టిపిసీసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగంతో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ దళిత నేత గజనంద్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జన్మ దినాన్ని మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేసిన తెల్ల హరికృష్ణ..



**కూకట్ పల్లి జనవరి 3 వెలుతురు:**
చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం ఎంతో హర్షదాయకమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీసీ సంక్షేమ సంఘం బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ అన్నారు. సందర్భంగా కూకట్ పల్లి షంషీగూడలోని ప్రభుత్వ పాఠశాలలో సావి త్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా శాలువతో సన్మానం చేసి, సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ ఎంపీ ఆర్ కృష్ణయ్య ఎంతో కాలంగా సావిత్రిబాయి పూలే జన్మదినం రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేస్తూ, ప్రతి సంవత్సరం అనేక చోట్ల కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ప్రభుత్వం సావిత్రి భాయ్ పూలే విద్యారంగానికి చేసిన కృషిని, మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సమాజంలో మహిళా విద్య కొరకు అనేక ఛీత్కారాలను ఎదుర్కొని, మొక్కవోని ధైర్యంతో మహిళాభ్యున్నతికి కృషి చేసినసావిత్రి బాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తెల్ల హరికృష్ణ మాట్లాడుతూ ఇది నిజంగా మహిళాభ్యున్నతి కోసం కృషిచేసిన వారికి గుర్తింపు నివ్వడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి పాత్రికేయ మిత్రులు దాసరి రాహుల్ ప్రదీప్, బుల్లెట్ రవి, నిమ్మ గళ్ళ అర్జున్, శ్రీనివాస్ చారి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత రామకృష్ణ గౌడ్ లకు శుభాకాంక్షలు వెల్లువ...





**కూకట్ పల్లి జనవరి 3 వెలుతురు:**
నూతన సంవత్సరం సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువ నేత దొడ్ల రామకృష్ణ గౌడ్ లను డివిజన్ పరిధిలోని సాయి నగర్ వెస్ట్ కాలనీ, పీజేఆర్ నగర్ కాలనీకి చెందిన పలువురు నాయకులు శుక్రవారం వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందజేసి, అనంతరం కార్పొరేటర్ కు తన చిత్రపటాన్ని బహుకరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, ప్రదీప్ రెడ్డి, షౌకత్ అలీ మున్నా, అజీబ్, అగ్రవాసు, మహేష్, అశోక్, హమ్మద్, యాదగిరి, నాగరాజు, అస్లాం, పరమేష్, అఖిల్ ఖాన్, వాజీద్, నర్సింగ్, ప్రభాకర్, శ్రీధర్, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, సంతోష్ బిరాదర్, ఉమేష్, ప్రవీణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన సత్యం శ్రీరంగం...



**కూకట్ పల్లి జనవరి 3 వెలుతురు:**
తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం శుక్రవారం గాంధీ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ ఆధ్వర్యం లో పరిశుద్ధ కార్మికులకు దుప్పట్ల పంపిణీ



**వెలుతురు, పెద్ద అంబర్ పేట్, జనవరి 3:**
రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో ఇటీవల విలీనమైన తారమాతి పేట్. గౌరెల్లి. బాచారం. కుత్బుల్లాపూర్ గ్రామాలలో పని చేస్తున్న గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు గ్రేటర్ నల్గొండ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 130 మందికి షట్టర్లలను హై కోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా గ్రేటర్ నల్గొండ లైన్స్ క్లబ్ ,హైకోర్టు సీనియర్ లాయర్ రాపోలు భాస్కర్ పాల్గొన్ని మాట్లాడారు, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనే సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి ,మన్నె నరసింహారెడ్డి ,మరియు లయన్స్ మెంబర్స్ తో పాటు తారమాతిపేటతాజా మాజీ సర్పంచ్ మూల మహేష్ గౌడ్ ,పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ బొర్ర.అనురాధ , పరిశుద్ధ కార్మికులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు,

## ఆధర్శ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే - అమర్ సింగ్

**మేడిపల్లి, వెలుతురు:-**
భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రి భాయ్ పూలే జయంతి వేడుకలు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఘనంగా నిర్వహించారు.. ఈ మేరకు శుక్రవారం మేడిపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా పాశం బుచ్చియాదవ్, సుక్క దయానంద్, పంగా ప్రణయ్, పాశం సత్యంల ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అమర్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా సావిత్రి భాయ్ పూలే చిత్ర పటానికి నివాళులు అర్పించిన అనంతరం మేయర్ మాట్లాడారు.. నాటికి నేటికి ఈ సమాజంలో ఆధర్శ ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని ఆయన కొనియాడారు.. ఆనాటి కట్టుబాట్లను కాదని 1848లోనే సావిత్రిబాయి పూలే పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించడం అనేది అసామాన్య విషయమని ఆయన పేర్కొన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజం కోసం తపించిన గొప్ప మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుర్ర శ్రీకాంత్ గౌడ్, కో అప్షన్ మెంబర్ ఇర్ఫాన్, కొల్తూరి సాయి తధితరులు పాల్గొన్నారు.



## చదువుల తల్లి సావిత్రి భా పూలే జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఐద్వా మహిళ సంఘము..

### మండల అధ్యక్షురాలు జి. సుగుణ, ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి



**కూకట్ పల్లి జనవరి 3 వెలుతు:**
బాలానగర్ మండలంలోని రాజు కాలనీలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రి భా పూలే 194 జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు జి. సుగుణ, ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి లు పాల్గొని మాట్లాడుతూ సావిత్రి భా పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులుగా కుల, మతాలు లేని శాస్త్రీయ సమాజం కోసం కృషి చేసిన ఆ చదువుల తల్లికి నిజమైన నివాళి అన్నారు. సేవా రంగం అనగానే ఒక ఫ్లోరెన్స్ నైటింగేల్, ఒక మదర్ థెరిస్సా గుర్తుకు వస్తారు. వారి స్థాయిలో, వారి కంటే ముందుగానే సావిత్రి బాయి పూలే మహారాష్ట్రలో గొప్ప సామాజిక విప్లవానికి పునాది వేశారని అన్నారు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే పేరుందారని తెలిపారు. 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించి ఆమె తన తొమ్మిదవ ఏటనే పన్నెండేళ్ళ జ్యోతిరావు పూలేతో 1840లో వివాహం చేసుకొని నిరక్షరాస్యులైన ఆమె భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో వారి వద్దనే విద్యనభ్యసించి, విద్యావంతురాలు అయిందన్నారు. ఉపాధ్యాయ శిక్షణపొంది, 1848 జనవరి 1న భర్త జ్యోతిబా పూలేతో కలిసి అణచివేతకు గురైన కులాల బాలికల కోసం పుణెలో సావిత్రిబాయి మొదటి పాఠశాలను ప్రారంభించిందన్నారు. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపదహ్ లాంటి సమస్త హక్కులు నిరాకరించబడిన సమాజంలో ఆనాటి కట్టుబాట్లను, సాంప్రదాయాలను ఎదిరించి, విధి నిర్వహణ విషయంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొని నిలిచి గెలిచారని కొనియాడారు. కేవలం నాలుగు సంవత్సరాల కాలంలోనే గ్రామీణ ప్రాంతాలలో 18 ఏళ్లకే 20 పాఠశాలలను ప్రారంభించి, ఉచిత విద్యనందించి, విద్యా ఉద్యమాన్ని ప్రారంభించిందని జీవిత కాలం మొత్తంలో 52 పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. ఈ క్రమంలో ఆమె ఆధిపత్య భావజాలం గల వారి నుండి అనేక దాడులు, అవమానాలను ఎదుర్కొన్నది. ఈ నేపథ్యంలో చివరికి 1849 లో భర్తతో కలిసి గృహ బహిష్కరణకు గురి కావలసి వచ్చింది. స్త్రీ, పురుషులు కులమతాలకు అతీతంగా విద్య నభ్యసించడం సహజమైన హక్కు అని, అందుకే అందరూ చదవాలి, అందరూ సమానంగా బతకాలి అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవమూర్తి సావిత్రి బాయి అన్నారు. బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాల కోసం బలమైన ఉద్యమాన్ని నడిపారు. దాని మహిళా విభాగం సావిత్రి బాయి పూలే ఆధ్వర్యంలో నడిచేదని ఆమె ఆశయం కోసం కృషి చెయ్యడమే నిజమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు బి. భారతి, ధనలక్ష్మి, అనిత, రేహిమ, ప్రియ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం..

## పథకాల అమలు పక్కాగా సాగాలి !

పథకాలు ఏవైనా ఓటు బ్యాంక్‌తో కాకుండా..ప్రజల సర్వతో ముఖాభివృద్ధిని కాంక్షించి కొనసాగించాలి. అవసరం మేరకే పథకాలను ప్రవేశ పెట్టడం జరగాలి. అలా జరిగినప్పుడే వాటికి సార్థకత ఉంటుంది. కొత్తగా రేషన్ కార్డుల మంజూరు, రైతుభరోసాకోసం తెలంగాణ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కొత్తగా మళ్లీ రేషన్ కార్డులు ఇస్తామని కూడా అంటున్నారు. ఇప్పటికే జనాభాను మించి పేద కుటుంబాలను గుర్తించి బియ్యం పంపిణీ చేస్తున్నారు. ధరలు పెరిగిన నేటి కాలంలో కిలో రూపాయి బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఎపిలో వేలకోట్ల రూపాయల బియ్యం పక్కదారి పట్టాయి. గోడౌన్ల నుంచే మాయం అయ్యాయి. నేతలే సూత్రధారులుగా మారి పక్కదారి పట్టించారు. ఇలాంటి సమయంలో తెలుగు రాష్ట్రాల్లో బియ్యం పథకాన్ని తక్షణం సమీక్షించాలి. వ్యాపారంగా మారిన చౌకబియ్యం ధరలను పెంచాలి. అలాగే పేదలను గుర్తించి వారికి మాత్రమే బియ్యం అందేలా చేయాలి. దీంతో ఖజానకు వేలకోట్లు ఆదా అవుతాయి. దీనిని సంస్కరించకుండా పోరాదు. ఉచిత విద్యుత్ కూడా సక్రమంగా పొలాలకు వెళ్లేది లేనిది లెక్క కట్టాలి. రైతుభరోసా కూడా కేవలం పంటలు వేసే వారికి అందాలి. ఈ పథకాలను పక్కాగా లెక్కలు తీసి అమలు చేయాలి. అప్పుడు వేలకోట్లు ఆదా కావడంతో ఖజానాకు భారం తప్పుతుంది. రైతుభరోసాకు సంబంధించి త్వరలో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించదిం, రైతు భరోసాపై మంత్రివర్గానికి చేయాల్సిన సిఫార్సులపై కేబినెట్ సబ్ కమిటీ చర్చించింది. సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని కమిటీ నిర్ణయించింది. రైతు భరోసాకు ఐటీ చెల్లింపు, భూమి పరిమితిని పెట్టవద్దని కమిటీ అభిప్రాయపడింది. అలాగే, రైతుల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని సబ్ కమిటీ నిర్ణయించింది. ఇదే సందర్భంలో రేషన్ బియ్యం, ఉచిత విద్యుత్ పొందుతున్న రైతుల నుంచి కూడా దరఖాస్తులు తీసుకోవాలి. ఇక్కడే ఎవరు పేదో..ఎవరు కాదో తెలుస్తుంది. గ్రామాల్లో ఎవరెవరు ఉచితంగా పథకాలు అప్పనంగా పొందుతున్నారో క్షేత్రస్థాయి అధికారులకు తెలుసు. పక్కాగా వీటిని అమలు చేయడంలో ఎవరికీ అభ్యంతరాలు ఉండవు. రైతుభరోసా కోసం అధికారుల సర్వే, శాటిలైట్ మ్యాపింగ్ ద్వారా సాగు భూములను గుర్తించాలనుకోవడం మంచిదే. గతంలో లాగా ఎవరికి పడితే వారికి రైతుభరోసా పేరుతో దుబారా చేయకపోవడం మంచిదే. ఇది పంటలు పండించే రైతులకు కూడా ధైర్యం ఇచ్చేది కానుంది. జనవరి 5 నుంచి 7 వరకు రైతు భరోసా దరఖాస్తులు స్వీకరించే అవకాశముందని, సంక్రాంతి పండుగ తర్వాత సర్కార్ రైతు భరోసాను అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధం అవుతున్న వేళ... ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిందే. కేబినెట్ భేటీలో రైతు భరోసాకు సంబంధించి తుది నిర్ణయం తీసుకోనున్నందున వివరాలు సేకరించడంలో తప్పులేదు. గత ప్రభుత్వం ఒక కోటీ 53 లక్షల ఎకరాలకు రైతుబంధు ఇచ్చింది. గుట్టలు, వెంచర్లు, సాగుచేయని భూములకు కూడా గత ప్రభుత్వం రైతు బంధు ఇచ్చి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని, ఇప్పుడు అలా కాకుండా కేవలం సాగు చేసే భూములకు రైతు భరో సా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది. ధరణి పోర్టల్ రికార్డుల ప్రకారం ఒకకోటి 53 లక్షల ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా ఇందులో సాగుచేసే భూమి కోటి 30 లక్షలు ఎకరాలుగా ప్రభుత్వం గుర్తించింది. కేవలం ఈ భూ ములకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. తెలంగాణ విస్తీర్ణం 1,12,000 చదరపు కిలోమీటర్లు... అంటే దాదాపు 2 కోట్ల 75 లక్షల ఎకరాల భూమి. దీనిలో కోటీ 60 లక్షల ఎకరాలు వ్యవసాయ భూమి, 66 లక్షల ఎకరాలు అటవీ భూమి, మిగిలినవి గ్రామకంతాలు, పట్టణాలు, దేవాలయ మాన్యాలు, వక్ఫ్, ఇనాం, శిఖం కింద ఉన్నాయి. ఈ లెక్కలన్నీ కూడా ఉజ్జాయింపు లెక్కలే కానీ, వాస్తవమైన రుజువులు చేయగలిగే స్పష్టమైన లెక్కలు లేవు. దీని కోసం ఎంత కష్టమైనా పొజిషన్ ప్రకారం సమగ్ర భూసర్వే చేసి తీరాలి. భూమికి సంబంధించి ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వ హామీ మేరకు కార్యాచరణ సాగాలి. అన్యాక్రాంతం, కబ్జా అయిన ప్రభుత్వ భూముల రక్షణ తో పాటు దేవాదాయ భూములను కూడా రక్షించాలి. ఇందుకోసం ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయాలి. గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్‌లో అవతవకలు జరిగాయని గుర్తించినందున సరిదిద్దే పనిలో పారదర్శకంగా, పక్కాగా పనిచేయాలి. నిజానికి తెలంగాణ భూ సమాచారం విషయంలో దాపరికాలు ఏమీ ఉండవు. ఏ ఊరిలోకి వెళ్లినా, ఈ భూమి ఎవరిది అని అడిగినా... పూర్తి సమాచారాన్ని ప్రజలు నోటితో చెప్పేస్తారు. అటువంటి తెలంగాణలో భూ విషయంలో రహస్యం చేయడం వెనక ఉన్న మతలబు ఎవరికీ అర్థం కాలేదు. నేడు భూమాతలో ప్రతి విషయాన్ని నిర్భయంగా, నిర్దిష్టంగా తెలుసుకునే అవకాశం కల్పించారు. రానున్న మూడు నెలల్లో మరిన్ని అంశాలను పొందుపరుస్తూ, నిపుణుల నుండి మరికొన్ని సూచనలు, సలహాలు తీసుకొని తెలంగాణ రైతాంగ సమస్యలను తీర్చేందుకు, సులువైన మార్గాలను పొందుపరిచేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా భూమాత పనిచేస్తే రైతులకు గొప్ప భరోసా కల్పించినట్లే అవుతుంది. ఈ క్రమంలోరైతు భరోసా సాయం మీద కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వం పాస్ పుస్తకం ఉన్న ప్రతి ఒక్కరికి రైతుబంధు ఇచ్చింది. కొండలు, గుట్టలు, ఫామ్‌హౌస్‌లు, కంచెలకు కూడా డబ్బులిచ్చింది. ఈ ప్రభుత్వం కేవలం వ్యవసాయానికి మాత్రమే సాయం అందించాలనే దృఢమైన లక్ష్యంతో ఉన్నది. ప్రతి గ్రామంలోని విలేజ్ అగ్రికల్చరల్ ఆఫీసర్, శాటిలైట్ సహాయంతో పంట పొలాలను గుర్తించి నిజమైన రైతులకు సాయం అందించేందుకు రంగం సిద్ధం చేస్తున్నా తీరు అభినందనీయం. ఈ క్రమంలో విద్యుత్ వాడకం, చౌకబియ్యం సరఫరాలపైనా దృష్టి పెడితే మంచిది.

# అంధుల అక్షర శిల్పి లూయిస్ బ్రెయిలీ




నేడు ప్రపంచ అందులకు జ్ఞానక వాటాలను ప్రసాదించిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ. 1809 సంవత్సరము జనవరి 4 న ప్యారిస్ దగ్గరలోని "క్రూవే" అనే గ్రామంలో జన్మించాడు. అతని తండ్రి చెప్పులు కుట్టి కుటుంబాన్ని పోషించేవాడు పని దొరికితేనే తిండి లేకుంటే పస్తులే అన్నట్లుగా ఉండేది వారి పరిస్థితి. ఒకరోజు తండ్రి చెప్పులు కుట్టే పనిలో బిజీగా ఉండగా అక్కడ ఉన్న పరికరాలతో ఆటలాడుకుంటుండగా పదునైన సన్నని చువ్వ ఒకటి కంటిలో గుచ్చుకుంది. ఆసుపత్రికి తీసుకెళ్లే లోగా ఒక కంటి చూపు పూర్తిగా కోల్పోయాడు. పేద కుటుంబం కావడంతో మెరుగైన వైద్యం అందించలేకపోయారు. ఈలోగా రెండవ కంటికి కూడా ఇన్ఫెక్షన్ సోకి మూడేళ్ల వయసులోనే మొత్తం కంటిచూపు కోల్పోయాడు బ్రెయిలీ. చూపు కోల్పోయినా నిరాశ చెందలేదు. అందుకు తండ్రి ప్రోత్సాహం కూడా తోడైంది. లూయిస్ చదువుకునేందుకు పెద్ద చెక్కపై మేకుల్ని అక్షరాల రూపంలో బిగించి లూయిస్ ని వేలితో స్పర్ష ద్వారా తాకమనే వారు తండ్రి. అలా లూయిస్ కు తన తండ్రే మొదటి విద్యా బోధకుడయ్యాడు. లూయిస్ కి మంచి ధారణ, గ్రహణ శక్తి ఉండటం వల్ల పాఠశాలల్లో ఉపాధ్యాయుల మన్ననలను పొందేవాడు. తన పదవ ఏటా పారిస్ లోని "నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ ది బ్లైండ్" స్కాలర్ షిప్ కు ఎంపికయ్యాడు. గ్రామంలోని పాఠశాలకు అన్న, అక్కతో కలిసి వెళ్లేవాడు లూయిస్. అక్కడ పని చేస్తున్న ఉపాధ్యాయులు అంతా లూయిస్ ప్రతిభను చూసి అతన్ని అంధుల పాఠశాలకు రెకమండు చేశారు. అలా 1819 లో లూయిస్ కాగితంపై ఉబ్బెత్తుగా తగిలి గుర్తుపట్టే విధంగా ఉండే విధానం ద్వారా చదువుకున్నాడు. ఈ పద్ధతిని లైన్ టైప్ అంటారు. ఈ విధానం ద్వారానే తన విద్యాభ్యాసం కొనసాగించాడు. లూయిస్ ఎంత ప్రతిభావంతుడు అంటే తన చదువుకున్న స్కూల్లోనే 17 ఏళ్ల వయసులోనే ఉపాధ్యాయుడుగా నియమించబడ్డాడు. అప్పటికే అందుబాటులో ఉన్న అంధుల లిపి చదువుకోడానికి మాత్రమే ఉపయోగపడేది. తిరిగి రాయాలంటే ఇంకా ఖర్చుతో కూడుకున్న విషయం. పైగా లైన్ టైప్ విధానం కష్టంగా ఉండి పుస్తకాలు పెద్దగా బరువుగా ఉండేవి. వీటి ఖరీదు కూడా ఎక్కువ. దీంతో సులభంగా ఉండేలా లిపిని కనిపెట్టేందుకు బ్రెయిలీ పరిశోధనలు చేసేవాడు. 1821 చార్లెస్ బార్బేరియన్ అనే సైనిక అధికారి శత్రువులకు అర్థం కాకుండా సందేశాలను సైనికులకు పంపడం కోసం 12 చుక్కల సీక్రెట్ కోడ్ భాషను ఉపయోగిస్తూ ఉండేవాడు. లూయిస్, సైనికాధికారి అయిన చార్లెస్ బార్బేరియన్ దగ్గర చేరి 12 చుక్కల సీక్రెట్ కోడ్ భాషపై పరిశోధించి చివరకు 1832లో ఆరు చుక్కల లిపిని కనుగొన్నాడు. ఈ లిపిలోనే అంకెలను చిహ్నాలను రూపొందించాడు. అంధుల కోసం లిపిని సృష్టించాడు. ఇలా ఆరు చుక్కలతోనే సులభంగా, తేలికగా ఉండే లిపిని లూయిస్ బ్రెయిలీ కనిపెట్టాడు. పైకి ఉబ్బెత్తుగా ఉండి చేతి వేళ్ళతో స్పృశిస్తూ చదువుకోగలిగేలా ఉంటుంది ఈ లిపి. దీన్ని మరింత అభివృద్ధి చేసి లెక్కలు అభ్యసించడానికి, సంగీతాన్ని నేర్చుకోవడానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దాడు. అందుకే అతని పేరు మీద గానే దీనికి "బ్రెయిలీ లిపి" అని పేరు వచ్చింది. బ్రెయిలీ లిపితో అంధులు చదువుకోవడం సులభంగా మారింది. అయితే ఈ లిపి మొదట్లో ఆదరణకు నోచుకోలేదు. అంధులకు ఈ లిపి పనికిరాదనే విమర్శలు కూడా వచ్చాయి. దీనితో మరిన్ని పరిశోధనలు చేసిన బ్రెయిలీ పేపర్ పై రంధ్రాలు సులభంగా చేసే డెకా పాయింట్ అనే విధానాన్ని రూపొందించాడు. పగలు ఉపాధ్యాయుడుగా పనిచేస్తూ రాత్రుళ్ళు పరిశోధన చేసేవాడు. చిన్నప్పటి నుండే అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్న బ్రెయిలీ క్షయ వ్యాధితో 43 ఏళ్ళ వయసులో 1852 జనవరి 6 న మరణించాడు. ఆయన మరణించాకనే ఈ లిపికి పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. బ్రెయిలీ శిష్యులు తమ గురువుగారు రూపొందించిన లిపికి గుర్తింపు నివ్వాలని పోరాటం చేయగా అతని లిపికి అధికారిక గుర్తింపునిచ్చి 1852 లో ఫ్రాన్స్ దేశం బ్రెయిలీని "తమ దేశపు ముద్దు బిడ్డగా(ది గ్రేట్ సన్ ఆఫ్ ఫ్రాన్స్)" ప్రకటించింది అలాగే లూయిస్ స్వంత ఊరులో అతని పేరు మీద "లూయిా మ్యూజియాన్ని" ప్రారంభించింది. 1854 లో ప్రపంచ వ్యాప్తంగా బ్రెయిలీ లిపి వాడుకలోకి వచ్చింది. బ్రెయిలీ చేసిన సేవలకు గుర్తుగా ఎన్నో దేశాలు బ్రెయిలీ బొమ్మతో కూడిన నాణెములు విడుదల చేశాయి. వీటిలో అమెరికా, బెల్జియం, ఇటలీ దేశాలు కూడా ఉన్నాయి. నా భారతదేశం కూడా రెండు రూపాయల నాణెములను బ్రెయిలీ బొమ్మతో విడుదల చేసింది. ప్రపంచంలోనే ప్రముఖ పుస్తకాలన్నీ కూడా ఇప్పుడు బ్రెయిలీ లిపి తో ముద్రిస్తున్నారు. కొన్ని దినపత్రికలు కొన్ని స్పెషల్ మేగజైన్లు బ్రెయిలీ లిపిలో ముద్రిస్తున్నారు. కాకుండా పబ్లిక్ స్థలాలలో కూడా బ్రెయిలీ లిపి తో విషయాలను తెలిపేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి. అందుకు లూయిస్ చేసిన అపారమైనటువంటి కృషియే కారణం. యునెస్కో గుర్తింపు పొందిన ప్రాంతాలన్నింటిలో ను బ్రెయిలీ లిపిలో సమాచారం ఉండటం తప్పనిసరి చేయబడింది. ఈ లిపిలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ లాంటి ఉన్నతమైనటువంటి చదువులు చదివి విజయం సాధించి సమాజంలో మిగతా వారి కంటే తామేమి తక్కువ కాదని నిరూపిస్తున్నారు. ఈ రోజున ప్రపంచ దేశాలన్నీ బ్రెయిలీ లిపిని ప్రోత్సహిస్తున్నాయి. దివ్యాంగులకు వీలైనంతగా ఈ భాషను చేరువ చేస్తున్నాయి. మన కేంద్ర ప్రభుత్వం కరెన్సీ నోట్లను రద్దు చేసినప్పుడు కొత్తగా తెచ్చిన కరెన్సీ నోట్లకు ఓ వైపున దివ్యాంగులు అర్థం చేసుకునేలా ప్రత్యేక లైన్లను ఇచ్చింది. ఇలా ప్రపంచ దేశాలు చూపు లేని వారికి బ్రెయిలీ లిపి ద్వారా అన్ని విషయాలూ తెలిసేలా చేస్తున్నాయి. కంప్యూటర్ కీ బోర్డులు స్మార్ట్ ఫోన్ ఫిజికల్ కీ బోర్డుల్లోకి కూడా బ్రెయిలీ లిపిని ప్రవేశపెడుతున్నారు.

లూయిస్ బ్రెయిలీ పుట్టిన రోజైన జనవరి 4 న ప్రతి సంవత్సరము "ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం" జరుపుతారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఒక తీర్మానంతో 2019 జనవరి 4 నుంచి ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరము బ్రెయిలీ దినోత్సవం జరుపాలని పిలుపునిచ్చారు. బ్రెయిలీ భాషను కనిపెట్టిన లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా ఈ రోజున వేడుకలు మాత్రమే కాదు, విద్యా సంస్థల్లో లూయిస్ బ్రెయిలీ కృషిని బోధిస్తారు. అలాగే అంధుల కోసం ఏం చెయ్యాలి, ప్రపంచ దేశాలు వారి సంక్షేమం కోసం తీర్మానాలు చేస్తాయి. నేడు అంధులు కూడా అన్ని రంగాల్లో విజయం సాధిస్తున్నారు అంటే దానికీ కారణం లూయిస్ బ్రెయిలీనే.

చూపు లేని వారికి చూపునిచ్చి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహాత్ముడు లూయిస్ బ్రెయిలీ కు వినమ్రంగా జోహార్లు అర్పిద్దాం. సదా వారి సేవలను స్మరించుకుందాం. అంధులను అందరితో సమానంగా ఆదరిద్దాం.



**ఇంజమూరి రఘునందన్,**
సెల్: 9866102962
తెలంగాణ టీచర్స్ ఫెడరేషన్ (టిటిఎఫ్) పూర్వ రాష్ట్ర అధ్యక్షులు



బార్ షాపులో ఒక అబ్బాయి
పనిచేస్తుండగా,,
బార్లో బాగా తాగుతున్న
ఒక వ్యక్తి ఆ అబ్బాయి
పడే కష్టాన్ని చూసి,,
బాధతో ఇలా అన్నాడు..

"బాబూ! ఇంత చిన్న
వయస్సులో చాలా
కష్టపడుతున్నావు..
ఇక్కడ పనిచేయకు..
ఇక్కడే ఉంటే నువ్వు,,
నా లాగ పెద్ద
తాగుబోతువు అవుతావు..
వేరే ఎక్కడికైనా వెళ్ళి పనిచేసుకో పో..!"

దానికి ఆ అబ్బాయి..
ఇలా అన్నాడు...

"అయ్యా! మీరు కూడా
ఇక్కడికి ఇక రాకండి..
మీరు ఇలాగే తాగి
మీ ఆరోగ్యం పాడై మీరు
చనిపోతే మీ కొడుకు కూడా
నాలాగే ఇక్కడికి రాకుండా
ఉండాలంటే
దయచేసి మీరు తాగకండి..."

# స్పీకర్ కు శుభాకాంక్షలు తెలిపిన శ్రీగణేష్



**వెలుతురు, సిటీ కల్చరల్ :** నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పిడపర్తి శ్రీగణేష్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మినిస్టర్ క్వార్టర్స్ లో ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శ్రీగణేష్ కుటుంబ సభ్యులు ప్రముఖ కవి వేమూరి అనంత రామకృష్ణ శర్మ, అభినవ్ ఉన్నారు.

# బిసి నాయకత్వాన్ని హైజాక్ చేస్తున్న కల్వకుంట్ల కుటుంబం

- ఇందిరాశోభన్

**వెలుతురు, సిటీ కల్చరల్ :** రవీంద్ర భారతిలో సావిత్రిభాయి పూలే 194వ జయంతి ఉత్సవాల సందర్భంగా సావిత్రీబాయి పూలేకి నివాళులు అర్పించాను.సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు. మహిళల అభ్యుదయానికి మార్గదర్శి,సంఘసంస్కర్త కవయిత్రి సావిత్రి బాయి పూలే మహిళల చదువుతోనే సమాజంలో మార్పు అని ముందు చూపుతో తొలి పాఠశాలకు ఆజ్యం పోసిన ఆమె ఆలోచనలకుబాటలు వేస్తున్న ప్రజా ప్రభుత్వం.ఎన్నడు బిసి ల గురించి మాట్లాడని కవితమ్మ 10 సం అన్ని దిచ్చుకున్నదే కాక చివరకు బిసి నాయకత్వాన్ని కూడా హైజాక్ చేయడం విడ్డూరం.ఇప్పటి కైనా బిసి లు మేలుకోండి. తెలంగాణ ఉద్యమంలో పని చేసిన బిసి బిడ్డ తుల ఉమక్క బిసి నాయక త్వం వహించలేదా?అధికారం




కోల్పోయిన అహంకారం ఆధిపత్యం తగ్గలే.మీకు దమ్ముంటే బిసి నాయకున్ని మీ పార్టీ అధ్యక్షుణ్ణి చేసి చిత్త శుద్ధి చాటుకోండి. మళ్లీ అధికారం కోసం బిసి లను ఎరగా వాడే మోసం కుట్ర జరుగుతుంది.తెలంగాణ బిసి సమాజమా అప్రమత్తంగా ఉండండి.బిసి ల,అనగారిన వర్గాల హక్కులను కాపాడేది కాంగ్రెస్ మాత్రమే.సావిత్రి భాయి లెక్క అణగారిన వర్గాల కోసం పని చేస్తున్న సీతక్క ను అవమానించిన కవితమ్మ నీకు పుట్ట గతులు ఉండవు.

## ఇజ్తిమా గాహ్ కార్యక్రమానికి
# అన్ని ఏర్పాట్లు పూర్తి

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**శంకర్ పల్లి వెలుతురు జనవరి 3**

రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి పట్టణంలోని అతిథి గ్రౌండ్ లో శనివారం నుండి ప్రారంభం కానున్న ఇజ్తిమా గాహ్ కార్యక్రమం. అక్కడ ఏర్పాట్లను చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలే యాదయ్య పరిశీలించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు మరియు మైనారిటీ నాయకులతో కలిసి సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి గారు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సరూర్ నగర్ సీనియర్ ఏ ఓ కు శుభాకాంక్షలు తెలిపిన విద్యుత్ ఉద్యోగులు



**వెలుతురు, వనస్థలి పురం, జనవరి 3:**

సరూర్ నగర్ సర్కిల్ సీనియర్ అకౌంట్ ఆఫీసర్. ఆర్.రమణ రెడ్డి కి 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలను పలువురు విద్యుత్ శాఖ ఉద్యోగులు , సిబ్బంది తదితరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకౌంట్ ఆఫీసర్ భాను ప్రకాష్ సింగ్ ,అసిస్టంట్ అకౌంట్ ఆఫీసర్ శీనివాస్ రెడ్డి ,జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రమేష్ ,ప్రసాద్ ,జూనియర్ అకౌంట్ ఆఫీసర్ .ప్రహ్లాద్ ,చుక్క.గిరి ,నవీన్ రెడ్డి, విష్ణు, శంకరయ్య,రవీందర్, శివ,పుష్ప లత,తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా సావిత్రిబాయి పూలే
# జయంతి వేడుకలు



**వెలుతురు, హయత్ నగర్, జనవరి 3:**

భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే1831 జనవరి 3 – 1897 మార్చి 10 ?? బాలికల చదువు కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్యమూర్తి, సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కుంట్లూరు, తట్టి అన్నారం, ఆర్ ఎన్ ఆర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి వారి స్మృతికి ఘన నివాళులు అర్పించి మహిళ ఉపాధ్యాయురాలకు సన్మానం చేశారు,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఏఐ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో పెనులు, పుస్తకాల లను అందించారు , ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు వినోద్ నాయక్, గర్ల్స్ కన్వీనర్ శ్రావణి, పార్వతి ,అంజి తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసిన యూత్ కాంగ్రెస్ నేత శివ చరణ్ రెడ్డి




**వెలుతురు, ఎల్ బి నగర్, జనవరి 3:**

రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన జక్కిడి శివ చరణ్ రెడ్డి మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో విజయం సాధించిన జక్కిడి శివ చరణ్ రెడ్డిని నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి సత్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# జర్నలిస్టులకు అండగా డబ్ల్యూజేఐ

- అన్ని జిల్లాలలో డబ్ల్యూజేఐ
- జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం
- మేడిపల్లి మండలంలో యూనియన్ సన్నాహక సమావేశం
- యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నందనం కృపాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్



**మేడిపల్లి, వెలుతురు:–**

క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే జర్నలిస్టులకు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా( డబ్ల్యూజేఐ ) అండగా నిలుస్తుందని, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నందనం కృపాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ లు తెలిపారు. శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడిపల్లి మండలంలో యూనియన్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారిద్దరూ యూనియన్ ఆవిర్భవించిన తీరును, ఆవశ్యకతను వివరించారు. దేశవ్యాప్తంగా సేవలందిస్తున్న భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంస్థగా ఆవిర్భవించిన డబ్ల్యూజేఐ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు వేగంగా విస్తరిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండలంలో యూనియన్ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు బాధ్యతలను అప్పగించారు. త్వరలోనే మేడిపల్లి మండల కమిటీతో పాటు మేడిపల్లి మల్కాజిగిరి జిల్లా కమిటీని సైతం ఏర్పాటు చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ మేరకు మేడిపల్లి నిర్మాణ కమిటీ బాధ్యులుగా కూరెళ్ళ ఉపేందర్, వావిలాల చంద్రశేఖర్, వెంకన్న, నరేందర్ లను నియమించారు. డబ్ల్యూజేఐ ఆధ్వర్యంలో నిర్వహించే జర్నలిస్టుల పురస్కార కార్యక్రమ బ్రోచర్ ను ఈ సందర్భంగా వారు విడుదల చేశారు. ఈ సమావేశంలో సురేష్ చౌదరి, శ్యాంసన్ జార్జ్, నందీష్, బి శ్రీనివాస్, కుమార్, శ్రీరామోజు శంకరాచారి, ప్రకాష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే



## లిటిల్ స్టార్ స్కూల్ కరెస్పాడెంట్ సంజీత్ కుమార్



**శంకర్ పల్లి వెలుతురు జనవరి 3:**

స్థానిక లిటిల్ స్టార్స్ హై స్కూల్ లో సావిత్రి బాయి పులే జయంతి ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలో పాఠశాల పూర్వ విద్యార్థి నేడు స్థానిక బాలికల పాఠశాలలో ఉపాధ్యాయురాలు జ్యోతిని సన్మానించారు. అదేవిధంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయురాలులకు సన్మానం చేసి గౌరవించారు. ఈ వేడుకలో పాఠశాల కరెస్పడెంట్ సంజిత్ కుమార్ మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయిని, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి.యుక్తవయస్సు రాకముందే ఆడవారికి వివాహం చేసే ఆచారం ప్రకారం, సావిత్రీబాయి పూలేకు తొమ్మిది నుండి 13 సంవత్సరాల వయస్సు గల జ్యోతిరావు పూలే వయస్సులో వివాహం జరిగింది. అయినప్పటికీ, జ్యోతిరావు తన యువ వధువుపై చూపిన ప్రభావం భారతదేశ గమనాన్ని పూర్తిగా ఎలా మారుస్తుందో వారి కుటుంబంలో ఎవరూ గ్రహించలేదు. అంటరానితనం, గుత్తాధిపత్య విద్య, అసమానత, మహిళల స్థితిగతులు వంటి అన్ని సామాజిక రుగ్మతలను గమనించిన తర్వాత జ్యోతిరావు మహిళలకు విద్యను అందించాలని ఎంచుకున్నారు . అయితే, అతను దీన్ని ఎలా సాధిస్తాడు? బాలికల కోసం మహిళా ఉపాధ్యాయులను తయారు చేయడంలో సహాయం చేయడానికి, తనకు అదనపు మహిళలు అవసరమని అతనికి తెలుసు. అతను తన జీవిత భాగస్వామితో ప్రారంభించాలని నిర్ణయించుకున్నాడు. సావిత్రీబాయి పూలే తన భర్తకు భోజనం తీసుకురావడానికి మధ్యాహ్నం తన పొలాలను సందర్శించినప్పుడల్లా, జ్యోతిరావు ఆమె పక్కన కూర్చుని ఆమెకు జ్ఞానాన్ని అందించేవారు. అని పిల్లలకు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంజిత్ కుమార్, ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మిక కర్షక రైతు కూలీలకు అండగా ఎర్రజెండా

- భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల వారోత్సవాలు
- జాల గూడెం గ్రామంలో రెపరెపలాడిన ఎర్రజెండా
- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



**చేవెళ్ళ వెలుతురు జనవరి 3**

చేవెళ్ల మండలంలోని జాల గూడెం గ్రామంలో గ్రామ శాఖ కార్యదర్శి అంజిరెడ్డి అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంత ఉత్సవాల లో భాగంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య హాజరై సిపిఐ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ సిపిఐ పార్టీ అని దేశ స్వాతంత్రం కోసం కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు ఎన్నో త్యాగాలు చేసిన ఘనత ఒక్క సిపిఐ పార్టీకే దక్కుతుందని కొనియాడారు. దేశంలో ఎన్నో రంగు రంగుల పార్టీలు పుట్టుకొస్తూ ఉంటాయి కనుమరుగై పోతుంటాయి కానీ సిపిఐ పార్టీ మాత్రం సృష్టి ఉన్నంత వరకు మనిషిలో రక్తం ఉన్నంతవరకు బతికే ఉంటుందని కష్టజీవులకు ఎండిన డొక్కలకు కార్మిక కర్షక రైతులకు అండగా ఉండి నిరంతరం వారి హక్కుల సాధనకై పోరాటం చేస్తూనే ఉంటుందని తెలిపారు. ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ యొక్క గొప్పతనాన్ని గ్రామ గ్రామాన వాడవాడల తెలియపరచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కే రామస్వామి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, బి కే యం యు జిల్లా అధ్యక్షుడు జె అంజయ్య, మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మీనాక్షి, ఆశా వర్కర్ కళావతి, విజయమ్మ, లలిత, యశోద, సుగుణమ్మ, వెంకటమ్మ, ఏఐటీయూసీ మండల నాయకులు యాదగిరి, శ్రీకాంత్, పెంటయ్య, బీరప్ప, సత్తయ్య, బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ నేత లింగంగౌడ్ రూపొందించిన బీసీ సంక్షేమ సంఘం నూతన కాలమానిని ఆవిష్కరించిన పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్

- బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం.
- టీపిసిసి అధ్యక్షులు మహేశ్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు జనవరి 03:**

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ రూపొందించిన నూతన కాలమాణిని హైదరాబాదు లోని రవీంద్ర భారతిలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మట్లాడుతూ బీసీలకు నిజమైన న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ అని సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు.బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఛైర్మన్ మెట్టు సాయి,తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు బూర శ్రీనివాస్ అనంతుల సాయి బండి గారి భరత్ రవి, గుంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు

# మన్మర్రి పాఠశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం





**చేవెళ్ళ వెలుతురు జనవరి 3**

ఆధునిక భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయిని క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా చేవెళ్ళ నియోజక వర్గం షాబాద్ మండలంలోని ప్రాథమిక పాఠశాల, మరియు ఉన్నత పాఠశాల మన్మర్రీలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు, మరియు సామాజిక కార్యకర్త మర్పల్లి అశోక్ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయినిలను శాలువతో సత్కరించి, శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చదువులో చురుకుగా గల విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారి నినదించిన మహిళ సావిత్రిబాయి పూలే అని, ఆధునిక విద్య ద్వారానే స్త్రీ అభివృద్ధి సాధ్యమని నమ్మిన స్త్రీ విద్యా ప్రధాయిని, నాటి మణువాదాన్ని వ్యతిరేకించి స్త్రీలకు విద్యనందించిన తొలి విప్లవ కారిణి అని ఆధునిక భారతదేశంలో మహిళ విద్యకు తొలి అడుగులు వేసిన ఆదర్శమూర్తి సావిత్ర బాయి పూలే అని, ఆకటితో ఆలమట్టించే పేదవారిని హక్కున చేర్చుకొని అన్నం పెట్టిన ఆదర్శ దంపతులు సావిత్రిబాయి పూలే మరియు జ్యోతిరావు పూలే అని, ఆనాడు ప్లేగు వ్యాధి సోకిన ఎంతోమంది రోగగ్రస్తులను చేరదీసి వారికి పరి చర్యలు చేసి చివరికి ప్లేగు వ్యాధితో మరణించిన చిరస్మరణీయురాలు జ్యోతి క్రాంతి సావిత్రిబాయి పూలే అని వారి సేవలను కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, ఉపాధ్యాయులు చంద్రయ్య, దశరథ్ రెడ్డి, అంబర్సింగ్, సుదర్శన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలేకు నివాళులు



**సరూర్ నగర్ వెలుతురు జనవరి 03:**

చదువుల తల్లి సావిత్రి బాయి పూలే 194వ జయంతి ఉత్సవాలు సరూర్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఉమాదేవి గారు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

ఆమె నిరుపమాన సేవలను నిత్యం స్మరించుకోవాల్సిన బాధ్యత ఆధునిక భారత సమాజంపైన ఎంతైనా ఉంది. 1848 లో బాలికల కోసం దేశంలోనే మొదటి పాఠశాలను స్థాపించారు. ఇంతటి అసామాన్యమైన కృషి సల్పిన భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే జన్మదినమైన జనవరి 3 ను తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వము మహిళా ఉపాధ్యాయ దినోత్సవం" గా ప్రకటించడంతో రాష్ట్రంలోని మహిళా ఉపాధ్యాయులు సంతోషంగా ఉన్నారని అందుకు నిర్ణయించి ఉత్తర్వులు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఆమె భావాలను, ఆదర్శాలను స్మరించుకుంటూ వాటికోసం పునరంకితం కావడమే మనం వారికి అందించే నిజమైన నివాళి అని అన్నారు.

సరూర్ నగర్ హైస్కూల్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వసంతకుమారి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గారు ఆడపిల్లలు చదువుకోవడానికి ఆమె చేసిన పోరాటమే నేడు ఇంతమంది మహిళలు చదువుకొని వివిధ రంగాలలో రాణించడానికి కారణమైందని అన్నారు. ఈ సందర్భంగా సరూర్ నగర్ హైస్కూల్ మహిళా ఉపాధ్యయులందరిని సన్మాణించినట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బి. అరుణాదేవి, ఎస్. భాగ్యలక్ష్మి, పి. కవిత, బి. అరుణ, ఎం.వి.వి స్వర్ణలత, కె . ఉమా దేవి, పి. విజయశ్రీ, జి. మరియమ్మ, ఏ. మంజుల, ఎం. శోభారాణి, ఎం. యశోధర, కె. లలిత, రోజారామలక్ష్మి, జి. భాగ్యమ్మ, జి.పద్మ, ఏ.లలిత, ఎస్. ఇందిర, వి.సునీతా దేవి, ఎం.సుజాత, డి. రాధ, ఏ. రాధ, టీ.సాయి సరిత,వై.మాధవలక్ష్మి, ఎం. రమాదేవి, ఆర్. శేఖర్ రెడ్డి, సి.బాలనరేందర్, జి.సత్యనారాయణ, డాక్టర్ రామచంద్రుడు, ఎస్.మధుసూదన్ గౌడ్, ఎన్. నారాయణ, పి. వెంకటేష్, ఏ. భాస్కర్, పి. వెంకటేష్, ఏ. రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే దంపతులకు భారత రత్న ప్రకటించాలి

- **మహిళా బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలి**
- **మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన సిఎం కు కృతజ్ఞతలు**
- **బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 03:**

మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులకు భారత రత్న ప్రకటించాలని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే గారి 194 వ జయంతి సందర్భంగా సావిత్రీబాయి పూలే జయంతి ఉత్సవ అధ్యక్షురాలు పరమేశ్వరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల విద్యకు సంబంధించిన ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడిన సావిత్రిబాయి పూలే గారి జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి కృతజ్ఞతలు తెలియజేసి పూలే దంపతుల సేవలను త్యాగాలను గుర్తు చేసుకున్నారు. భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే గారు పునాది వేశారని, లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. సావిత్రిబాయి గారి ఆశయాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లులో బిసి మహిళలకు సబ్ కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సావిత్రి భాయి పూలే ఫౌండేషన్ చైర్మన్ మీనగ గోపి, బిసి పొలిటికల్ జేఏసీ సలహాదారు బడేసాబ్, నాయకులు రామ్మూర్తి గౌడ్, కల్పన దత్త, వనం తిరుపతయ్య యాదవ్, వివి గౌడ్,రాఘవేందర్,అంజన్న యాదవ్,మహేందర్ నాయుడు,దేవర శివ,వనం మల్లేష్ యాదవ్, వైనం శివన్న యాదవ్, మహమ్మద్,వసంత చారి తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు కుటుంబాలకు బరోసా పోలీసు భద్రత స్కీమ్

- **భద్రత స్కీమ్ చెక్కు అందజేసిన జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**వెలుతురు న్యూస్ సూర్యాపేట జనవరి 3**

పోలీసు సిబ్బంది కుటుంబాలకు బాసటగా పోలీసు భద్రత పథకం నిలుస్తున్నది అని జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అన్నారు.సూర్యాపేట ఆర్మూడ్ రిజర్వ్ నందు పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రాములు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగినది. ఇతని కుటుంబ సభ్యులకు పోలీసు భద్రత స్కీమ్ ద్వారా నగదు చెక్కును రాములు కుటుంబ సభ్యులకు ఈరోజు జిల్లా ఎస్పీ తన కార్యాలయం నందు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బంది కుటుంబాల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ పోలీసు శాఖ కృషి చేస్తుంది. భద్రత పథకం సిబ్బంది కుటుంబాలకు బాసట ఉన్నది అని అన్నారు.ఈ కార్యక్రమం నందు అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఏవో మంజు భార్గవి గారు ఉన్నారు.

# సావిత్రి భాయి పూలే ఆశయ స్ఫూర్తి నీ కొనసాగించాలి

- **రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరపడం హర్షనీయం**



**వెలుతురు న్యూస్ సూర్యాపేట జనవరి 3**

భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే ఆశయస్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలని సీఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి లు పిలుపునిచ్చారు. ఈ రోజు కెవిపిఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా ఎం వి యన్ భవన్లో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శూద్రులు, అస్పృశ్యులు చదివితే నాలుకలు కోయాలనీ, పాఠాలు వింటే చెవుల్లో సీసం పోయాలనే మానసిక చట్టాలను మట్టిలో పాతిపెట్టిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు.మను వాదుల విషమ షరతులను తన కాలిగోటికి కట్టేసి అనేక అవమానాలను, ఛీత్కారాలను భరించి పేదలకు, మహిళలకు చదువు నేర్పిన ధీరవనిత అని కొనియాడారు.శూద్రులు విద్య నేర్చుకోవడం సహజమైన హక్కని, అందరూ చదవాలనీ.. అందరూ అసమానతలు లేకుండా బతకాలని పరితపించిన స్ఫూర్తిప్రదాత అని అన్నారు. సావిత్రిబాయి పూలే గొప్ప ఉద్యమకారిణి, రచయిత్రి, మంచివక్త, కులంపై కలంతో యుద్ధం నడిపిన కవయిత్రి.స్త్రీ, పురుష సమానత్వం కోసం సాగిన ఉద్యమాల్లో ఆమె ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కులం, పురుషాధిక్య, సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్న ఏకైక మహిళ ఉద్యమకారిణి ఆమె అని అన్నారు.బ్రహ్మణీయ ఆధిపత్య వర్గాల చేతుల్లో ఉన్న ఆధిపత్య భావజాలానికి ప్రత్యామ్నాయంగా సాగిన పోరాటాల్లో ఆమె పీడితుల పక్షాల అగ్రగామిగా నిలిచారనీ తెలిపారు. సత్యశోధక్ సమభారతీయు లందరికీ సమాన ఉన్నత విద్య అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. కానీ నేడు దేశాన్ని కార్పొరేట్ శక్తులు ఏలుతున్నాయని అన్నారు. విద్య పేదలకు అందే పరిస్థితి లేదని సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్య అందరికీ అందే వరకు పోరాడుతామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవం గా జరపడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు టీపిటీఎల్ఎఫ్ జిల్లా కన్వీనర్ జే నరసింహారావు నాయకులు చినపంగి నరసయ్య, శ్రీనివాస్, మార్క్,లింగన్న,వెంకన్న, రాములు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా చదువుల అభ్యున్నతి కోసం పోరాడిన గొప్ప చదువుల తల్లి సావిత్రిబాయి పూలే

- **రవీంద్ర భారతిలో జరిగిన సావిత్రి భాయి భాయి పూలే 194వ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీసీ ఉద్యమ నేత లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు జనవరి 03:**

భారతదేశంలో మహిళలు చదువుకోవాలని తన జీవితాన్నే త్యాగం చేసి కోసం అనేక అవమానాలను భరించి వారు ఎదుగుదలకు అనేక రకాలుగా ప్రోత్సహించిన సంఘసంస్కర్త మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ కొనియాడారు.ఆమె 194వ జయంతి సందర్భంగా రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమ%శీ%ల్లో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు , అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో పీడిత ప్రజల పక్షాన నిలిచిన జ్యోతిబాపూలే పూలే అడుగుజాడల్లో నడుస్తు ఆనాటి బ్రహ్మనీయ కోణానికి వ్యతిరేకంగా పోరాడి, దళిత బహుజన బడుగుల కోసం వారు చదువుల కోసం కొట్లాడి, ఆమె వాళ్లకు చదువులు చెప్పారని వారు అన్నారు. ఈ రోజుల్లో కూడా మహిళలు అనేక ఆటుపోట్ల గురవుతున్నారని వారందరూ సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని, ఎక్కడైతే అణిచివేత గురైనారో అక్కడ చదువుతూ సమాధానం చెప్పాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యార్థి యువజన పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బూర శ్రీనివాస్, తెలంగాణ కల్లుగీత వృత్తిదారుల సంఘం కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ , ఆనంతుల సాయి రవి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీకి కార్యకర్తలే వెన్నుముక

- **కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**



**వెలుతురు, హయత్ నగర్, జనవరి 3:**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు శుక్ర వారం హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి స్వగృహంలో బీజేపీ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి వెన్నుముక అని , పార్టీ కార్యకర్తలబలంతోనే గత జిఎంసీ మరియు పార్లమెంట్ ఎన్నికలో ఘన విజయం సాధించడం జరిగిందన్నారు ,పార్టీ లో బూత్ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు పదాధికారుల నియామకాలు జరుగుతున్న సందర్భంగా బూత్ కమిటీలు మరియు డివిజన్ అధ్యక్షుని ఎన్నిక కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందనిజీవన్ రెడ్డి తెలిపారు ,రాష్టంలో ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని,ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతు ప్రజలోకి వెళ్తూ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపితం చేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చైయాలని కార్పొరేటర్ జీవన్ రెడ్డి పిలుపునిచ్చారు,డివిజన్ అధ్యక్షునిగా ఎవరు ఎనికైనా వారికి సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని జీవన్ రెడ్డి తెలిపారు,ఈ సమావేశం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళ్లెం రవీందర్ రెడ్డి , మల్కాజ్ గిరి పార్లమెంట్ జాయింట్ బండారి భాస్కర్ ,డివిజన్ ఇంచార్జి (జిల్లా కార్యదర్శి )అది నారాయణ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప ,అధ్యక్షురాలు పార్వతి ,ప్రధాన కార్యదర్శిలు సంఘీ అశోక్ ,గోవింద చారి తో పాటు బిజెపి పార్టీ ఇతర నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్ విడుదల



**వెలుతురు, హైదరాబాద్, జనవరి 3:**

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ యూనిట్ క్యాలెండర్ 2025 ను టీజీ పీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం, IAS (VR), టీజీపీఎస్సీ సభ్యురాలు అనితా రాజేంద్ర, IAS (రిటైర్డ్), ప్రొ. నర్రి యాదయ్య, యారబడి రామ్ మోహనరావు, పాలవాయి రజనీ కుమారి మరియు సెక్రటరీ డా. ఇ. నవీన్ నికోలస్, ఐ.ఎ.ఎస్. సమక్షంలో ఆవిష్కరించారు,ఈ సందర్భంగా జి. వెంకటేశ్వర్లు, ప్రెసిడెంట్ టీజీఓస్ హైదరాబాద్ సిటీ, మహ్మద్ సయీదుద్దీన్, టీజీఓస్ టీజీపీఎస్సీ కె.ఎం. మల్లికార్జున్, కార్యదర్శి టీజీఓస్ టీజీపీఎస్సీ . ఎం. రామకృష్ణ, ఎం. వెంకటేశ్వర్లు, శ్రీమతి పి. సరిత, శ్రీమతి. పి. సుశీల, ఎన్ . ఆంజనేయులు, రోహిత్, చైతన్య తదితరులు పాల్గొని టీజీఓ టీజీపీఎస్సీ క్యాలెండర్ – 2025ని ఆవిష్కరించినందుకు గౌరవ చైర్మన్‌కి ధన్యవాదాలు తెలిపారు.

## హిమాయత్ నగర్ లో ఘనంగా జరిగిన సావిత్రి బాయ్ పూలే జయంతి



**వెలుతురు, హిమాయత్ నగర్, జనవరి 3:**
సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్లో స్ట్రీట్ నెంబర్ 18 మల్లికార్జున్ నగర్ బస్తీ దగ్గర సావిత్రి జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు , ఈ సందర్భంగా కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శికుల వివక్ష, ప్రజా స్వామిక వ్యవస్థ తో పోరాడిన వీరనారి విద్యతోనే వనితకు అభివృద్ధి సాధ్యమన్న సామాజిక సంస్కర్త ఆదునిక భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలుబహుజనుల పాలిట చదువుల తల్లికి నివాళులు అర్పిస్తున్నామనీ మహాలక్ష్మి రామన్ తెలిపారు,మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధమ మహిళా ఉపాధ్యాయులైన శ్రీమతి సావిత్రి జ్యోతిరావు పూలే గౌరవార్ధం ఆవిడ జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి మహిళలందరికీ గౌరవం ఇచ్చారని సిఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్స్ జి. రామన్ గౌడ్ ,సత్యం గౌడ్ ,యాదగిరి సుతారి, జాకీ హుస్సేన్, సర్ఫరాజ్, మల్లేష్, ప్రియ రాజ్, సంజీవ్ రెడ్డి, రమేష్, శివ, హితేష్, సందీప్, కొండయ్య, శేఖర్, పురుషోత్తం, ఆదర్శ్, సుధాకర్, అంజన్ కుమార్, జగదీష్, తదితరులు పాల్గొన్నారు ,

## పేపర్ బాయ్ ని అభినందించిన స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం

- **ఓవైపు పేపర్ బాయ్ గా పని చేస్తూ మరోవైపు విద్యలో రాణిస్తున్న రక్షిత్ ఇతర విద్యార్థులకు ఆదర్శం ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**(రాపర్తి భాస్కర్ గౌడ్)**
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 3:**
హనుమకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పేపర్ బాయ్ రక్షిత్ పుట్టినరోజు సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ ఉదయం 5 గంటలకు లేచి ఓ వైపు పేపర్ బాయ్ గా పని చేస్తూ మరోవైపు వడ్డేపల్లి ప్రభుత్వ పాఠశాలలో 7 వతరగతి చదువుతూ విద్యలో రాణిస్తున్న రక్షిత్ ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభినందించారు. చిన్న వయసులోనే ఇంటింటికి పేపర్ వేస్తూ కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్న రక్షిత్ పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శనీయమని అన్నారు. ఇలాగే కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థి రక్షిత్ పుట్టినరోజు సందర్భంగా నూతన వస్త్రాలు, పుస్తకాలు కొనుగోలు చేసుకోమని కొంత నగదును ఎమ్మెల్యే శ్రీహరి బహుమతిగా అందజేశారు.

## సమస్యలతో వచ్చే ప్రజలను ఆదుకోవాలి,ప్రజల మన్ననలు పొందాలి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి.

- **జిల్లాలో గ్రూప్ 4 ద్వారా రెవిన్యూ శాఖ లో 47 మందికి ఉద్యోగాలు.**
- **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**వెలుతురు న్యూస్ సూర్యాపేట జనవరి 3**
సమస్య లతో వచ్చే ప్రజలకి సహాయం చేస్తూ వారిని ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఇటీవల టి జి పి ఎస్ సి ద్వారా ఉద్యోగం పొందిన 47 మందికి కౌన్సిలింగ్ నిర్వహించి రెవిన్యూ శాఖ లో పోస్టింగ్ ఆర్డర్లు ఇచ్చారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఉద్యోగం సాధించునందుకు అభినందనలు తెలిపారు.రెవిన్యూ కార్యాలయాలకి వచ్చే ప్రజలతో మంచిగా ప్రవర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వ్యక్తికి చేరే విధంగా కృషి చేయాలని,కార్యాలయానికి సమయ పాలన పాటించాలని, ఎలాంటి అత్యాశ కి పోకుండా విధులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమం లో పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,సూపరిటీడెంట్ పద్మారావు,సిబ్బంది,అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగడప శివారం మరణం కుటుంబానికి ఆర్థిక సాయం

- **ఆర్థిక సాయం అందజేసిన మారేపల్లి మల్లారెడ్డి**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 3**



కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన కొండగడప శివరాం S/O శ్రీను మరణించగా, కొమ్మాయిగూడెం యూత్ ద్వారా మరణం వార్త తెలుసుకున్న మల్లికార్జున స్కూల్స్ అధినేత మారేపల్లి మల్లారెడ్డి 10,000/- తక్షణ ఆర్థిక సహాయం చేయడం జరిగింది. అలాగే తర్వాత ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని వారి యొక్క తల్లిదండ్రులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో గురిజాల మహేష్ రెడ్డి, కల్లూరి శివకుమార్, అంబాలా మహేష్, ఆకిటి శేఖర్, కొండగడప రాజు,ఎర్ర కిరణ్, కల్లూరి మహేష్, జల్లెల్ల లింగస్వామి, రేపాక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలి మాజీ స్పీకర్ మధుసూదానా చారి ని కలిసిన సంస్థాన్ నారాయణపురం విశ్వ బ్రాహ్మణ నాయకులు

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు జనవరి 03:**
తెలంగాణ తొలి శాసనసభాపతి శాసన మండలి ప్రధాన ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారీ కలిసి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సంస్థాన్ నారాయణపురం విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం నాయకులు పెద్దలు. మధుసూదనాచారి విశ్వ బ్రాహ్మణుల అభివృద్ధి కోసం సహకారం అందిస్తానని చెప్పారు. విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.ఈ సందర్భంగా కలిసిన వారిలో సంఘం రాష్ట్ర నాయకులు శ్రీ కొండపర్తి బాల బ్రహ్మచారి సంఘం మండల శాఖ అధ్యక్షులు దాసోజు వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు చల్లేటి యాదగిరి చారి ,మండల ప్రధాన కార్యదర్శి కొండోజు వెంకటేశ్వర్లు ,మండల ఉపాధ్యక్షులు వజ్రాల వెంకటాచారి ,కొండోజు విజయ్ కుమార్ చారి, మహేశ్వరం నాగభూషణ చారి, సంబోజు సురేష్ చారి, కూరెళ్ల జలంధరాచారి ,గుంటూజు కుమారస్వామి చారి తదితరులు పాల్గొన్నారు.



## గంజ్ హైస్కూల్ బోనగిరి నందు ఘనంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం.





**భువనగిరి వెలుతురు జనవరి 03:**
ప్రభుత్వ ఉన్నత పాఠశాల గంజ్ బోనగిరి నందు సావిత్రిబాయి పూలే జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయ దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల అలంకరించి ఆమె జీవితంలోని ఘట్టాలను వివరించారు ఈ కార్యక్రమంలో భాగంగా న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంఘ ప్రతినిధులు హాజరై విద్యార్థులకు వారి భవిష్యత్తు గురించి మార్గదర్శనం చేశారు .
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి బి రేణుక గారు ఉపాధ్యాయులు ప్రభాకర్ , ఏ వి ఎస్ ఎస్ ఆర్ మూర్తి, వెంకటరమణ ఉపేంద్ర, ఉమా, శర్మ,రామలింగయ్య,సంతోష్, కృష్ణయ్య, శ్రవణ్ , రాము, వాణి, మరియు న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంఘ ప్రతినిధులు ALN రెడ్డి, వాణి రెడ్డి, రాజశేఖర్, సంధ్య, రమేష్ పాఠశాల శ్రేయోభిలాషి చంద్ర మహేందర్ గుప్తా గార్లు పాల్గొన్నారు తరువాత పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు

# అసమానతలను దిక్కరించి ఆడపిల్లలకు చదువు నేర్పిన పోరాట యోధురాలు సావిత్రిబాయి పూలే

- **ఎస్ఎఫ్ఐ జాతీయ కమిటి సభ్యురాలు మమత**
- **ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహిళా అధ్యాపకులకు సన్మానం**

**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 3**
అసమానతలను ధిక్కరించి ఆడపిల్లలకు చదువు నేర్పిన పోరాట దివిటి సావిత్రిబాయి పూలే అని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మెడబోయిన మమత అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా మహిళా అధ్యాపకులకు సన్మానకార్యక్రమం నిర్వహించారు. మండల కార్యదర్శి పుట్టల ఉదయ అధ్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ ఆధునిక భారతదేశంలో మొట్టమొదటిగా అనగారిన వర్గం ఆడపిల్లలకు చదువు నేర్పించి చైతన్యం తీసుకొచ్చి వెలుగులు నింపిన మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. తన మీద ఆధిపత్య వర్గాలు దాడి చేస్తున్న, చంపడానికి ప్రయత్నం చేసిన చదువు చెప్పడం మానలేదు అన్నారు. నేటి తరం ఆడపిల్లలు సావిత్రిబాయి పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని చదువుల్లో అన్ని రంగాల్లో ముందుండి రాణించాలని అన్నారు. మహిళా సాధికారత కోసం కృషి చేసిన సావిత్రిబాయి పూలేను నేటి ఆడపిల్లలు గుండెల్లో



పెట్టుకొని చూసుకోవాలన్నారు.ప్రస్తుత సమాజంలో సామాజిక అంశాలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం విద్యార్థులు పాటుపడడమే వారికి మనమిచ్చే ఘన నివాళి అన్నారు. సమాన విద్యా అవకాశాలు అందరికీ కల్పించాలని ఎస్ఎఫ్ఐ చేసే పోరాటాల్లో అందరూ భాగస్వా మ్యా లు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బుంగ సంజీవ,ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, కళాశాల మహిళా అధ్యాపకులు నిర్మల,కరుణ, నాగమణి, రాజేశ్వరి, ఉమారాణి, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్,మండల నాయకు లు భూక్య సంతోష్ ప్రజానాట్య మండలి మండల కార్యదర్శి గంటే పాక శ్రీకృష్ణ,తుర్కపల్లి నరేష్,గట్టు నరేష్ గొరిగె ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సంస్థాన్ నారాయణపురం మండల పార్టీ అధ్యక్షుని ఎన్నికల అభిప్రాయ సేకరణ

**సంస్థాన్ నారాయణపురం వెలుతురు న్యూస్ జనవరి 3**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని బీజేపీ మండల కార్యాలయంలో ఆ పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం మండల స్థాయిలో అభిప్రాయ సేకరణ కార్యక్రమా న్ని మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ అధ్యర్యంలో నిర్వహించడం జరుగినది ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ నుండి అబ్జర్వర్ గా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ గారు, ఎన్నికల అధికారిగా గుజ్జుల సురేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ బీజేపీ పార్టీలో మాత్రమే సామాన్య కార్యకర్తకు కూడా అత్యంత ఉన్నతమైన స్థానం లభిస్తుందని, కార్యకర్తలే పార్టీ యొక్క బలమని ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గ్రహించాల ని అన్నారు. ఈ సంస్థాగత ఎన్నికలలో గెలిచినవారు పార్టీ కార్యకర్తలందరిని కలుపుకొని పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో



దాసోజు బిక్షమా చారి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,భాస్కర నర్సింహా వంగరి రఘు,సాగర్ల లింగయ్య,దాసోజు వెంకటాచారి,నందగిరి జగత్ కుమార్, సంగిశెట్టి లక్ష్మినారాయణ,జక్కర్తి బిక్షం,బండమీది కిరణ్, గొల్లూరి యాదగిరి,ఉప్మాగుల గిరిబాబు గౌడ్,సంపతి సుధాకర్ రెడ్డి,సుర్వి వెంకటేష్ గౌడ్,కోడూరు బీరప్ప,ఆంగోతు హతీరామ్ నాయక్,ఏనుగు బుచ్చి రెడ్డి,గూడూరు ఇంద్రసేనా రెడ్డి,కట్కూరి వెంకటేష్,బూస శీను,నర్రి నర్సింహా,గోధుమగడ్డ వెంకట్ రెడ్డి,గూడూరు మంజునాథ్ రెడ్డి,సుర్వి లింగస్వామి గౌడ్, సూరపల్లి శివాజీ, చిలువేరు వెంకటేష్,ఆత్కూరి రాములు, ఊడుగు నాగరాజు,సుర్వి సురేష్ గౌడ్,గోధుమగడ్డ జంగారెడ్డి, వంటల గణేష్ యాదవ్,గొల్లూరి సాయి సాగర్,జర్పుల వినోద్ నాయక్,తంగేళ్ల సత్తయ్య,కొర్ర నరేందర్, పార్టీ క్రియాశీల సభ్యులు మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## నిముషప్రియ విడుదలకు కృషి

- **విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్**

**న్యూఢిల్లీ,జనవరి3( వెలుతురు):**
యెమెన్‌లో ఓ హత్యా నేరంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న భారతీయ నర్స్ నిమిష ప్రియ కు మరణశిక్ష ఖరారైంది. ఆమెను విడిపించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిపై తాజాగా విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందించారు. 'నిమిష ప్రియ కేసులో మేం పరిణామాలన్నింటినీ సునిశితంగా పరిశీలిస్తున్నాం. ఈ కేసులో ప్రభుత్వం అన్ని రకాలుగా సహకారం అందిస్తోందని తెలిపారు. కాగా.. నిమిషను విడిపించాలని ఆమె కుటుంబం కేంద్రాన్ని అభ్యర్థిస్తోంది. యెమెన్ దేశ అధ్యక్షుడి నిర్ణయంతో ఆమెకు నెల రోజుల లోపులో మరణశిక్ష అమలయ్యే అవకాశాలు ఉన్నాయని ఇదివరకే పలు మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇదిలావుంటే మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు ను పదవి నుంచి దింపేందుకు అక్కడి ప్రతిపక్షాలు కుట్ర చేశాయని అందులో భారత్ ప్రమేయం ఉందని ఆరోపిస్తూ యూఎస్ మీడియా ప్రచురించిన కథనాన్ని విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. అందులో ఎలాంటి విశ్వసనీయత లేదని పేర్కొంది. ముయిజ్జును అభిశంసించేందుకు ఆయన సొంత పార్టీలోని 40 మంది ఎంపీలకు కూడా లంచం ఇవ్వాలని అక్కడి ప్రతిపక్ష పార్టీ మాల్దీవియన్ డెమోక్రటిక్ పార్టీ యత్నించిందని, అందుకోసం భారత్ నుంచి 6 మిలియన్ల డాలర్ల సాయం కోరిందని ఆ కథనం సారాంశం.

## ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు నివాళులర్పించిన బీసీ సంఘం నాయకులు



**సంస్థాన్ నారాయణపురం మండలం వెలుతురు జనవరి 03 :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను బీసీ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ నేతలు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే మార్గ నిర్దేశనంలో మహిళా అభ్యుదయం కోసం ఆమె చేసిన త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షుడు వీరమల్ల కార్తీక్ గౌడ్,బొల్లెపల్లి లక్ష్మణ్,చేర్క సత్తమ్మ, మందుగుల బాలకృష్ణ, బచ్చనగోని గాలయ్య యాదవ్, సూరపల్లి శివాజీ,కరంటోత్ శ్రీను నాయక్,దుబ్బాక భాస్కర్, చిలువేరు అంజయ్య, ఉప్పల లింగస్వామి,ఏపూరి సతీష్, ఆంజనేయులు, రాచకొండ రమేష్, ఉప్పల నాగరాజు, గునిగంటి రాజు, చిలుకురి శ్రీనివాస్, నవీన్, బద్దం సాయి, గణేష్ పాల్గొన్నారు.

## రామన్నపేట నేతాజీ క్లబ్ స్థలాన్ని పరిరక్షించాలని సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేసిన సిపిఎం పార్టీ



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 3**
పట్టణ కమిటీ. సందర్భంగా రామన్నపేట మండల కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ మాట్లాడుతూ, రామన్నపేట మెయిన్ రోడ్ కు ఉన్న ప్రభుత్వ స్థలంలో గతంలో నేతాజీ క్లబ్ నిర్వహించారు. ఆ తర్వాత 1994లో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ నిర్వహించారు. నేడు ఇట్టి స్థలం నిరుపయోగంగా మారింది. ఇట్టి విలువైన స్థలంను కొంత మంది అన్యాక్రాంతం చేయుటకు ప్రయత్నిస్తున్నారు. కావున వెంటనే ఇట్టి స్థలానికి పెన్సింగ్ ఏర్పాటు చేయాలని మరియు ప్రజలకు ఉపయోగపడే విధంగా షాపింగ్ కంప్లెక్ నిర్మాణం చేయాలనీ వారు ఎం ఆర్ ఓ, ఎం పి డి ఓ, గ్రామ పంచాయతీ కార్యాలయాలకు వినతిపత్రం అందజేసి కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గాదె నరేందర్, అమూద ఆంజనేయులు, బావండ్లపల్లి సత్యం, బొల్లా వెంకన్న, అప్పం సంతోష్, కుందూరు వెంకటేశ్వర్లు, నకిరేకంటి సురేష్, తరిగొప్పుల వెంకటరెడ్డి, వేముల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇమంది ఉదయ్ ను పరామర్శించిన ఎంమ్మెల్సీ కోదండరాం

- ఇమంది కళ్యాణ్ కృష్ణ కు నివాళులు



**భద్రాద్రి కొత్తగూడెం వెలుతురు జనవరి 03:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టియూడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ ను వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ కోదండరాం పరామర్శించారు.. ఇటీవల హైదరాబాదులో మరణించిన కళ్యాణ్ కృష్ణ ఉదయ్ కుమార్ కు సోదరుడు. డిసెంబర్ 26వ తేదీ ఉదయం హఠాత్తుగా గుండెపోటు రావడంతో హైదరాబాదు వారాసిగూడలో కళ్యాణ్ కృష్ణ మరణించారు. ఈ నేపథ్యంలో ఆయన భౌతికకాయాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంనకు తీసుకువచ్చి కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్సీ కోదండరాం కొత్తగూడెం పాత బస్ డిపో ఏరియాలో ఉన్న ఉదయ్ కుమార్ నివాసానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అన్నివేళలా తన సహాయ సహకారాలు కళ్యాణ్ కృష్ణ కుటుంబానికి ఉంటాయని అధైర్యపడవద్దని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కోదండరాం యువసేన రాష్ట్ర అధ్యక్షుడు పొనుగోటి సంపత్ , వల్లాల భరత్, సాక్షి టీవీ శివ,చందు,ఇమంది హరికృష్ణ, శివ సుమన్ వినయ్ సంపత్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కన్యక పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శోభయాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్



**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 03:** వైశ్య రక్షక్ ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీ రామచంద్ర గోపాల కృష్ణమఠంలో నిర్వహిస్తున్న శ్రీదేవి భాగవతం శుక్రవారం భక్తి శ్రద్ధలతో ప్రారంభమైంది. ప్రవచకులు ఫనతుల మేఘరాజ్ శర్మ భాగవత విశిష్టతను భక్తులకు వివరించనున్నారు. ఇందులో భాగంగా స్థానిక శ్రీ కన్యక పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గౌరవ ఎమ్మెల్యే పాయల్ శంకర్ శోభయాత్రను ప్రారంభించారు.. కార్యక్రమంలో ఆర్యవైశ్య బంధువులు అదేవిధంగా భారతీయ జనతా పార్టీ నాయకులు లాలమున్న . జోగు రవి.ఆకుల ప్రవీణ్ ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే గారి ఆశయాలను కొనసాగించాలి!

- సావిత్రిబాయి పూలే త్యాగంతోనే సమాజంలో మార్పు మొదలు ...
- జిల్లాలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి....
- సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్






**సూర్యాపేట వెలుతురు జనవరి 03:** భారతీయ సంఘ సంస్కర్త, ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, పీడిత ప్రజలు ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి,విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి పూణేలో మొట్టమొదట బాలికల పాఠశాలను ప్రారంభించి,కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తన సామాజిక బాధ్యతగా విశ్వసించి నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి పోరాటం చేసింన ధీశాలి సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కలెక్టరేట్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ గారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే త్యాగాలతోనే సమాజంలో మార్పు మొదలైందని,స్వతంత్ర దేశంగా అవతరించక ముందే దేశంలో ఉన్న స్త్రీల హక్కుల కోసం విద్య కోసం మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులు సామాజిక రాజకీయ సాంస్కృతిక పరివర్తన కోసం తమ పోరాటంచేశారని,వారి పోరాట ఫలితంగానే నేడు స్త్రీలు స్వేచ్ఛ సమానత్వ సోదరభావ హక్కులు పొందుతూ,చదువుకోగలుగుతున్నారని,మహాత్మా జ్యోతిరావు పూలే భార్య అయిన సావిత్రిబాయి పూలే కృషి త్యాగం పోరాటం మూలంగానే నేడు మహిళలు విద్యను అభ్యసించే హక్కును పొందుతున్నారని, భారతదేశ చరిత్రలో తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్రకి ఎక్కడమే కాకుండా నిజమైన చదువుల తల్లిగా పిలువబడుతూ మేధావుల చేత,విద్యావంతుల చేత,సామాన్యుల చేత మన్ననలు పొందుతున్నారని అన్నారు. బాలికల విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషి మరువలేనిదని,సావిత్రిబాయి పూలే సేవలను ఆదర్శంగా తీసుకొని మహిళలు తమ సాధికారత కోసం నిరంతరం పోరాడాలని,అదేవిధంగా సూర్యాపేట జిల్లా మహిళా ఉపాధ్యాయులు బాలికల అక్షరాస్యత, సాధికారత కోసం కృషి చేయాలని విద్యార్థులను సోషల్ మీడియాకి, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించి వారికి అర్థం అయ్యేలా పాఠాలు భోధించి, వారిని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగేలా చూడాలని పిలుపునిచ్చారు. జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు గారు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని,వారితోనే సమాజంలోమార్పు సాధ్యమవుతుందని,సావిత్రి బాయి పూలే అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి కె.అశోక్, సంక్షేమ శాఖ అధికారులు లత, అనసూర్య, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి,సూపరిండెంట్లు పద్మారావు,శ్రీలత, సాయి గౌడ్,జిల్లా అధికారులు సూర్యాపేట మండల విద్యాశాఖాధికారి శేషగాని శ్రీనివాస గౌడ్, ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు జెల్లా ప్రసాద్ మరియు సూర్యాపేట జిల్లాలో పనిచేస్తున్న మహిళా ప్రధానోపాధ్యాయులు గోలి పద్మ, కస్తూరి శీదేవి, నాగరాణి,రేణుక,తీగల పూలన్, అరుణభారతి, రూపకళాబాయి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు నియోజకవర్గం రోడ్డు నెట్వర్క్ లో
# తెలంగాణ రాష్ట్రానికి రోల్ మోడల్ కావాలి

**రోడ్లు మరియు భవనాలు అధికారుల సమీక్షలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**మునుగోడు వెలుతురు జనవరి 03:** మునుగోడు నియోజకవర్గంలో ఈ నాలుగు సంవత్సరాలలో నిర్మించే రోడ్లు తెలంగాణ రాష్ట్రానికి రోల్ మోడల్ కావాలని అన్నారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో రోడ్ల నిర్మాణం పై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం టెండర్ ప్రాసెస్లో ఎన్ని రోడ్లు ఉన్నాయి. పనులు జరుగుతున్న రోడ్ల సంఖ్య ఎంత... భవిష్యత్తులో ఇంకా ఎన్ని రోడ్లకు టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలి. రోడ్డు నిర్మాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. గత పది సంవత్సరాలుగా నిర్వహణకు నోచుకోని రోడ్లన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో నిర్మించే రోడ్లకు డ్రైనేజీ, ఫుట్ పాత్, స్పీడ్ బ్రేకర్స్, సూచిక బోర్డులు ఉండేలా చూడాలన్నారు. ప్రతి రోడ్డు నిర్మాణంలో ప్రమాదపు మలుపులను తీసేసి వీలైనంత భద్రతతో కూడిన నాణ్యమైన రోడ్లను నిర్మాణం చేయాలని ఆదేశించారు. ప్రజలకు రోడ్డు భద్రత చాలా ముఖ్యమని సూచిస్తూ అధికారులతో మాట్లాడి రోడ్డు భద్రత కోసం ప్రత్యేక కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా రోడ్డు నిర్మాణాలు జరగాలని మునుగోడు నియోజకవర్గంలో నిర్మించే రోడ్లు తెలంగాణ రాష్ట్రానికి రోల్ మోడల్ గా ఉండాలని ఆకాక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో ఉమ్మడి నల్లగొండ ఆర్ అండ్ బి ఎస్ ఈ వెంకటేశ్వరరావు, ఈ ఈ శ్రీధర్ రెడ్డి, డి ఈ సుధాకర్ రెడ్డి, మునుగోడు ఏఈ శిరీష్, నాంపల్లి ఏఈ వికాస్ లు పాల్గొన్నారు

# వైద్య వృత్తి సేవ లాంటిది వైద్య సిబ్బంది కమిట్మెంట్తో పని చేయాలి

- 70 లక్షల వ్యయంతో మర్రిగూడెంలో డయాలసిస్ కేంద్రం ప్రారంభం
- డయాలసిస్ కేంద్రంలో సమీప గ్రామాల పేషెంట్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి
- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**మర్రిగూడ వెలుతురు జనవరి 03:** మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 70 లక్షల వ్యయంతో డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు గౌరవం కూడా శాసనసభులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రోజురోజుకు కిడ్నీ పేషెంట్లు ఎక్కువవుతున్న నేపథ్యంలో ఈ డయాలసిస్ కేంద్రం కిడ్నీ పేషెంట్లకు ఎంతో మేలు చేస్తుందని. మర్రిగూడ మండల సమీప గ్రామాల కిడ్నీ పేషెంట్లకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పేషంట్ల తాకిడిని బట్టి 24 గంటలు డయాలసిస్ కేంద్రం పనిచేయాలని, వైద్య సిబ్బంది షిఫ్టుల వారిగా పని చేయాలన్నారు. వైద్యం వృత్తి అనేది సేవలంటిదని వైద్య సిబ్బంది కమిట్మెంట్తో పని చేయాలని కోరారు. గ్రామాల వారీగా కిడ్నీ పేషంట్ల జాబితాను తీసుకొని రెగ్యులర్గా వాళ్లకు వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ డిఎంహెచ్ఓ పుట్ట మధు, డి సి హెచ్ డాక్టర్ మాతృ, మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, ఆస్పత్రి సిబ్బంది స్థానిక మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించిన చామల మల్లారెడ్డి



**వెలుతురు, నకిరేకల్, జనవరి 3:** సావిత్రిబాయి పూలే జయంతి మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపాల్ మల్లారెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సంఘసంస్కర్త, పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన దీరవనిత, సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థి ముందుకు పోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీనియర్ ఆధ్యాపకులు మద్దెల శ్రీనివాస్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆనాటి సమాజంలో అనిచివేతకు గురవుతున్న పేద ప్రజలను చేరదీసి కుల వ్యవస్థకు, పితృస్వామ్య వ్యవస్థకు బాల్యవివాహాలకు, మూఢనమ్మకాలకు, సతి సహగమనానికి వ్యతిరేకంగా వితంతు వివాహాలను ప్రోత్సహిస్తూ సమాజంలో మార్పు వచ్చే విధంగా పోరాటం చేశారు అని కొనియాడారు. సావిత్రిబాయి పూలే భర్త ప్రోత్సాహంతో అనేక పాఠశాలను స్థాపించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో పాటుపడడం జరిగింది అని తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి ఆమె ఆశయాలకు అనుగుణంగా గొప్పగా చదివి అత్యున్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. ఈ సందర్భంగా మహిళా అధ్యాపకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతరులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవోపేతంగా జరుపుతున్న ఆయుత చండీ యాగం లో పాల్గొన్న బిజెపి ఎంపి, ఏమ్మెల్యే లు





**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 03:** ఆదిలాబాద్ లోని డైట్ మైదానంలో అత్యంత వైభవోపేతంగా జరుపుతున్న ఆయుత చండీ యాగం భక్తి శ్రద్ధల నడుమ కొనసాగుతోంది. ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు శ్రీ కృష్ణ జ్యోతి స్వరూపానంద స్వామి జి నేతృత్వంలో చేపట్టారు. విశ్వశాంతి మహాయాగ మహోత్సవంలో భాగంగా ఉదయం శ్రీ లక్ష్మి గణపతి శ్రీ రుద్ర మృత్యుంజయ సహిత అమృత పాశు పశాస్త్ర హెూమములను చేపట్టగా.. అదిలాబాద్ గౌరవ పార్లమెంట్ సభ్యులు జి నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, కాగజ్నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు పాల్గొని గురూజీ యొక్క ఆశీర్వాదం తీసుకున్నారు అదిలాబాద్ ప్రజలందరూ ప్రశాంతంగా ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ ఇలాంటి యాగాలు ఆదిలాబాద్ లో జరగడం మనందరి అదృష్టమని అన్నారు.

## ఖేడ్ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం





**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 03 :** నారాయణఖేడ్ పట్టణంలోని మైనారిటీ బాలుర ఉన్నత పాఠశాల కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాదర్ మాట్లాడుతూ.. సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. సావిత్రి బాయి పూలే ప్రతి మహిళకు విద్యను అందించాలనే లక్ష్యంతో పోరాటం చేసి విజయం సాధించారన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కో-ఆర్డినేటర్ రాములు, సంజీవ నాయక్, వార్డెన్ ఇబ్రహీం, పాఠశాల కో-ఆర్డినేటర్ జకీర్, నాహెద ఉన్నిసా, అస్రా సుల్తాన, పద్మ, నవనీత, బుజమ్మ, భారతి, ఇష్రత్, నిశిత, పి.ఇ.టి అజీజ్, పి.డి సంతోష్ మరియు ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే



**హైదరాబాద్ వెలుతురు జనవరి 03:** సావిత్రిబాయి పూలే 194వ జయంతి రాష్ట్రస్థాయి ఉత్సవాలు హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ సమన్వయకర్త జాజుల శ్రీనివాస్ గౌడ్ సభాధ్యక్షుడు బి మని మంజరి గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ధనసరి సీతక్క పంచాయితీరాజ్ శాఖ మంత్రివర్యులు తెలంగాణ రాష్ట్రం, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, డాక్టర్ కే లక్ష్మణ్, రాజ్యసభ సభ్యుడు ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు బండ ప్రకాష్ డిప్యూటీ చైర్మన్ శాసన మండలి వీ శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి బీసీ కమిషన్ మెంబెర్ బాలలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళల ఉన్నతికి మహిళల అభివృద్ధికి తోడ్పాటు అందించినటువంటి వారిని గుర్తించి రాష్ట్రస్థాయిలో బహుమతుల ప్రధానం చేయడం జరిగింది అందులో భాగంగా ఎల్బీనగర్ ప్రాంతానికి చెందిన గుడిస ధనశ్రీ ని ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది ఈ సందర్భంగా ధనశ్రీ అవార్డు గ్రహీత మాట్లాడుతూ మహిళలు బాలికల విద్యకు ఆదిరాలిగా నిలిచిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడం గొప్ప విషయమని అభిప్రాయపడ్డారు. కుల వివక్ష పితృ స్వామిక వ్యవస్థ పోకడలపై పోరాడి వీరనారిగా గుర్తింపు పొందిన సావిత్రిబాయి జీవితం విద్యార్థులు ముఖ్యంగా ప్రజలందరూ కూడా ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆమె ఆదర్శలో ఆశయ సాధనకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి మహిళలు అందరూ తమ వంతు పాత్రను పోషించాలని స్పష్టం చేశారు మహిళల అభ్యున్నతి లింగ వివక్షకుల అసమాన తలపై పూలే దంపతుల అలుపెరగని పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. అంతేకాకుండా రాష్ట్రస్థాయిలో ప్రకటించినటువంటి ఈ అవార్డును తనను ఎంపిక చేయడంపై గర్వంగా ఉందని అంతేకాకుండా ఈ యొక్క అవార్డు స్వీకరించడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈ అవార్డు రావడం పట్ల కుటుంబీకులు మరియు సన్నిహితులందరూ కూడా సంతోషం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## సావిత్రిబాయి పూలే 194వ జయంతి ని ఘనంగా నిర్వహించిన కేవీపీఎస్





**బాగ్ అంబర్ పేట్ వెలుతురు జనవరి 03:** సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాల సందర్భంగా బాగ్ అంబర్ పేట్ లోని కేవీపీఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జనవరి 3న మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వ ప్రకటించడానికి అభినందిస్తూ ఈ పాఠశాలలో 10 మంది మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది.

ఈ సందర్భంగా ఈ సందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే సామాజిక వెనుకబడిన కులాల బహుజనుల కోసం మతఛాదొస్తవాద మనుస్మృతి సనాతన ధర్మం పేరుతో మహిళలను అవమానిస్తున్న చదువుకోవద్దు ఇలాంటి హక్కులు గాని ఉండకూడదు ఇంటికే పరిమితమై ఉండాలని భర్తను సుఖ పెట్టి పిల్లల కనాలి మరి ఏ హక్కు లేకుండా చేసే సమాజంలో తన భర్త జ్యోతిరావు బాపులే దగ్గరే ఆమె చదువుకొని అనేక అవమానాలను మనువాదుల నుండి ఎదుర్కొని వారిపై పోరాటం చేసి అనేక వేల మంది మహిళలకి చదువు నేర్పి అనేక సామాజిక ఉద్యమాలు మహిళా హక్కుల కోసం ఉద్యమించారు.

ఆమె ఉద్యమ స్ఫూర్తిని మనం కొనసాగించాల్సిన అవసరం ఉన్నదని చెప్పడం జరిగింది

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి స్కైలాబ్ బాబు మహేందర్ సుబ్బారావు ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు నాగేందర్ సాయి గణేష్ ప్లాన్ ఇండియా సూర్య కళ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 5న ప్రారంభం కానున్న ఖిజర్ యాఫై - 3 క్రికెట్ గోల్డ్ కప్

- ఈ నెల 13న మహిళలకు ప్రత్యేకంగా నిర్వహించనున్న ముగ్గుల పోటీలు..
- టోర్నిలో మొత్తంగా పాల్గొననున్న 16 క్రికెట్ జట్లు..జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రికెట్ క్రీడాకారులు..
- మొదటి బహుమతి ట్రోఫీతోపాటు రూ. 5,11,111లు, రన్నర్ కు ట్రోఫీతో పాటు నగదు పురస్కారాలు
- ఖిజర్ యఫై గోల్డ్ కప్ - 3 ఆహ్వాన కమిటీ చైర్మన్ పగిడిమర్రి రాములు నేత వెల్లడి...





**జహీరాబాద్ వెలుతురు జనవరి 03:** జాతీయ అంతర్జాతీయ స్థాయిలో జహీరాబాద్ పేరును వెలిగించడమే తమ లక్ష్యంగా ఖిజర్ యాఫై ముందుకు వెళ్లడం అభినందనీయమని ఖిజర్ యాఫై గోల్డ్ కప్ ఆహ్వాన కమిటీ చైర్మన్ పగిడిమర్రి రాములు నేత తెలిపారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి క్రీడా మైదానంలో మీడియా సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. ఈ నెల 5 వ తేదీ ఆదివారం నాడు ముఖ్య అతిథులుగా ఖిజర్ యాఫై హాజరై ఖిజర్ యాఫై - 3 క్రికెట్ గోల్డ్ కప్ టోర్నీని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ టోర్నీ జనవరి 5 2025 నుండి 14 జనవరి వరకు సాగుతాయని అన్నారు. ఈ టోర్నమెంట్ నందు మొత్తం 16 టీంలు పాల్గొంటున్నాయని, జమ్మూ కాశ్మీర్, మధ్యప్రదేశ్, బీహార్, ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, మహారాష్ట్ర, విదర్భ రాష్ట్రాల తమిళనాడు రాష్ట్రల నుంచి క్రీడాకారులు తమ ప్రదర్శనల కోసం ఇక్కడ రానున్నారని తెలిపారు. దూరప్రాంతాల నుంచి వచ్చే టీములకు ఖిజర్ యాఫై అన్ని సోకార్యలు కల్పిస్తున్నారని తెలిపారు. టొర్ని విన్నర్ కు మొదటి బహుమతి ఆరు లక్షల 11 వేయ్యిల 111 రూపాయలని, రన్నర్ కు 3 లక్షల 55 వేయ్యిల 555 రూపాయలు నగదుతో పాటు ట్రాఫిని అందజేయనున్నట్లు వారి తెలిపారు. జాతీయ అంతర్జాతీయ క్రికెట్ పోటీల్లో ఆడినటువంటి ఆటగాళ్లలో జహీరాబాద్ లో ఆడించేందుకే ఇంత పెద్ద మొత్తంలో ప్రైజ్ మనీని పెట్టడం జరిగిందని తెలిపారు. అదేవిదంగా జహీరాబాద్ ప్రాంతంలోని మహిళలకు క్రీడల పట్ల ఉత్సాహం పెంచేందుకుగాను ఈ నెల 13న ముగ్గుల పోటీలు కూడ ఖిజర్ యాఫై నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ముగ్గుల పోటీలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనాలని వారు కోరారు. అనంతరం మొహమ్మద్ జుబేర్ మాట్లాడుతూ క్రికెట్ టొర్ని పోటీలకు టొర్ని స్టాండింగ్ కమిటీ అధ్యక్షులుగా పబ్బతి సంతోష్ కుమార్ గుప్త, ఉపాధ్యక్షులుగా పట్లోళ్ల నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తట్టు నారాయణ ,ఆహ్వాన కమిటీ అధ్యక్షులుగా పి. రాములు నేత, ప్రధాన కార్యదర్శులుగా మొహమ్మద్ జాంగిర్ ఖురేషి, కండెం నర్సింలు, కార్యదర్శిగా మోతీరాం రాథోడ్, ఉపాధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్లా శాంతి నగర్, ఉమర్ అహేమద్ కోహిర్, వై. తులసిదాస్ గుప్తా , సభ్యులు జ్యోతి పండాల్, ఎంపిటిసి ఎన్. సంపత్ కుమార్, శివమూర్తి స్వామి, మొహమ్మద్ జుబేర్ ,టొర్ని మీడియా ఇంచార్జ్ గ సయ్యద్ మహబూబ్ అలీ ల ను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, తహ యఫై, టొర్ని నిర్వాహక కమిటీ అధ్యక్షుడు పబ్బతి సంతోష్ గుప్త, తులసి దాస్ గుప్త, మొహమ్మద్ జుబేర్, షేక్ మహేబూబ్, మొహమ్మద్ మొయిజుద్దీన్ లష్కరి, మొహమ్మద్ ఫెరోజ్, మీడియా ఇంచార్జ్ సయ్యద్ మహేబూబ్ అలీ, టొర్ని వ్యాఖ్యాత అబ్దుల్లా సిద్దిఖీ, ఖాజా పటేల్, మొహమ్మద్ మాక్సుద్, మొహమ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## రేజింతల్ దేవాలయ వార్షికోత్సవాలలో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ రెడ్డి

**జహీరాబాద్ వెలుతురు జనవరి 03:** రేజింతల్ శ్రీ సిద్ధి వినాయక స్వామి 225వ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ సంజీవ రెడ్డి అన్నారు.



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం రేజింతల్ లో స్వయంభూ శ్రీ సిద్ధివినాయక 225 వ జయంతి ఉత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు శుక్రవారం వారు పాల్గొని సిద్ధి వినాయకుడిని దర్శించుకుని స్వామి వారికి హారతి, అభిషేకం చేసారు.ఆలయకమిటీ సభ్యులు వారికి తీర్థప్రసాదాలను అందించి సన్మానించారు.రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెంది నూతన సంవత్సరంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు దేవాలయ కమిటీ చైర్మన్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రికు న్యూయర్ విశేష్ తెలిపిన కాంగ్రెస్ నాయకులు.....

- నూతన ఉత్సాహంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి..
- ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలకు అందేలా చూడాలి...
- మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్...



**జహీరాబాద్ వెలుతురు జనవరి 03:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్చార్జి ఏ.చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు వారిని కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్చార్జి ఏ.చంద్రశేఖర్ మాట్లాడుతూ నూతన సంవత్సరం లో కాంగ్రెస్ నాయకులు నూతన ఉత్సాహంతో పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలకు అందేలా చూడాలని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింహులు, కోహిర్ మండల అధ్యక్షుడు రామలింగారెడ్డి, యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, ఐన్టియుసి ప్రెసిడెంట్ రాజ్ కుమార్, జయరాజ్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధి వినాయకుడిని దర్శించుకున్న మాజీ మంత్రి చంద్రశేఖర్...





**జహీరాబాద్ వెలుతురు జనవరి 03:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్ కల్ మండలం రేజింతల్ లోగల శ్రీ సిద్ధి వినాయకుడి 225 వ జయంతి ఉత్సవాల నాల్గవ రోజు మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకుని స్వామి వారికి హారతి, అభిషేకం చేసారు. ఆలయకమిటీ సభ్యులు తీర్థప్రసాదాలను అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు హన్మంతరావు పటేల్, శ్రీనివాస్ రెడ్డి, రామలింగారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కండెం నర్సింహులు, ఎఎంసి వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ పిఎస్ఇస్సి చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, ఐన్టియుసి ప్రెసిడెంట్ రాజ్ కుమార్, న్యాల్కల్ యుత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జివన్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, ప్రేమ్ రాథోడ్, వేణుగోపాల్ రెడ్డి, చంద్రప్ప, మండల కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వాగ్దేవి పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు






**బొల్లారం వెలుతురు జనవరి 03:**
మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీ వాగ్దేవి విద్యా సంస్థల కరెస్పాండంట్ అంబవరం ఉదయ్ భాస్కర్ రెడ్డి పాఠశాల మహిళా ఉపాధ్యాయలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయలకు శాలువాతో సన్మానం చెసి మహిళా ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ వాగ్దేవి విద్యా సంస్థల కరెస్పాండంట్ అంబవరం ఉదయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా జనవరి 3న రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సావిత్రిబాయి పూలే జయంతిని 'మహిళా టీచర్స్ డే'గా నిర్వహించనున్నట్లు పేర్కొంటూ ఉత్తర్వులు జారీ చేసింది. సావిత్రిబాయి పూలే జయంతిని మనం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్నట్టు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ లో యున్న జీతాలు వెంటనే ఇవ్వాలి

- గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు చెల్లించకుంటే సమ్మెకు వెళ్లుతాం...
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు



**జహీరాబాద్ వెలుతురు జనవరి 03:**
గ్రామాలలో పారిశుధ్య పనులు చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్లో ఉన్న జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.సాయిలు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదని రెండు నుంచి ఐదు నెలల వరకు జీతాలు రాకుంటే కార్మికులు బతికేది ఎట్లాగో ప్రభుత్వం సమాధానం చెప్పాలని అన్నారు. ప్రభుత్వం తక్షణమే బడ్జెట్ విడుదల చేసి



వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. అరకొరగా విడుదలవుతున్న నిధులను కూడా పంచాయితీ అధికారులు ఇతర అవసరాలకు ఉపయోగిస్తున్నారు తప్ప వేతనాలు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. వెంటనే వేతనాలు చెల్లించక పోతే సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం ఆర్డీఓకి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షుడు సత్తయ్య, నాల్కల్ మొగుడంపల్లి, జహీరాబాద్ ఝరాసంఘం రాయకోడ్ మండలాల నాయకులు కిష్టయ్య రాజు రాబర్ట్ రాములు కమలమ్మ, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్-2025 డైరీ ఆవిష్కరణ చేసిన ముఖ్య మంత్రి



**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 3:**
తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 డైరీ మరియు క్యాలెండర్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు సహచర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో కలిసి ఆవిష్కరించారు,ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మరియు తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు,



# తెలంగాణ మణిహారం రీజినల్ రింగ్ రోడ్ : సిఎం రేవంత్ రెడ్డి



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 3:**
తెలంగాణ మణిహారం రీజినల్ రింగ్ రోడ్ (RRR)కు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వీలైనంత త్వరంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆర్ఆర్ఆర్ నిర్మాణంలో అటవీశాఖ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇందుకోసం అటవీ – ఆర్ అండ్ బీ శాఖలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని, రెండు శాఖల్లో ఒక్కో అధికారిని ప్రత్యేకంగా నియమించుకోవాలని చెప్పారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ,మంత్రివర్గ సహచరులు, ఉన్నతాధికారులతో నిర్వహించిన సమావేశంలో రీజినల్ రింగ్‌రోడ్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారుల ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు.నాగ్‌పూర్-విజయవాడ కారిడార్‌కు సంబంధించి తెలంగాణ జిల్లాల్లో అసంపూర్తిగా మిగిలిన భూసేకరణ ప్రక్రియను సంక్రాంతిలోగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రాష్ట్రంలో ప్రతి గ్రామం నుంచి మండల కేంద్రాలకు కచ్చితంగా బీటీ రోడ్లు ఉండాల్సిందేనని, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వీలైనంత వెడల్పు ఉండే విధంగా డిజైన్ చేయాలన్నారు. ఇందుకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ,కోమటిరెడ్డి వెంకటరెడ్డి కొండా సురేఖ ,ధనసరి సీతక్క ,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి ,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ,పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాలకు బెల్స్ సరఫరా చేయాలి: మంత్రి సీతక్క



( రాపర్తి భాస్కర్ గౌడ్)

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, జనవరి 3:**
ప్రతి అంగన్వాడి కేంద్రాలకు బెల్స్ ప్రొవైడ్ చేయాలని మంత్రి సీతక్క ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేశారు, అలాగే సమయానికి బడి గంట మోగించిన తరహాలోనే అంగన్వాడి కేంద్రాల్లో ఉదయం 9 గంటలకి బెల్ మోగించండి ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లా సంక్షేమ అధికారులు టీచర్లు ఆయాలతో సమావేశాలు నిర్వహించి లోటుపాట్లపై నివేదికలను సమర్పించాలని మంత్రి సీతక్క ఆదేశించారు,ఎక్కడ లోపాలు లేకుండా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా అంగన్వాడి కేంద్రాలను తీర్చిదిద్దాలని అంగన్వాడి కేంద్రాలు కార్పొరేట్ ప్లే స్కూల్ లను మించిపోయేలా పని చేయాలని అన్నారు ,ప్రవేట్ స్కూల్ లలో ఎల్కేజీ యూకేజీకి లక్షలు వసూలు చేస్తున్నారు,అందుకే అంగన్వాడి కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ పాఠాలను బోధిస్తున్నామని ఆమె చెప్పారు,డ్వా లకు మంత్రి సీతక్క ఉద్బోతమీరు మారండి.సమాజాన్ని మార్చుదాం.చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దుతామని సీతక్క చెప్పారు,డ్యూసీడీ కమిషనరేట్ ఆవరణలో ఉన్న ప్రభుత్వ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు హాజరైన మంత్రి సీతక్క సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ,



# కోటి రూపాయలు ఇస్తాను.. కానీ పుస్తకాలు ఇవ్వను : పవన్‌కళ్యాణ్



విజయవాడలోని ఇందిరాగాంధీ మైదానంలో 35వ బుక్ ఫెస్టివల్ ప్రారంభమయిన విషయం తెలిసిందే. ఈ బుక్ ఫెస్టివల్‌ను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జనవరి 2న సాయంత్రం లాంఛనంగా ప్రారంభించారు. 234 స్టాళ్లతో అనేకమంది ప్రచురణకర్తలు ఈ మహోత్సవంలో పాల్గొననున్నారు. సాహితీ నవజీవన్ బుక్ లింక్స్ అధినేత పిడికిలి రామకోటేశ్వరరావు పేరును ఈ బుక్ ఫెస్టివల్ ప్రాంగణానికి పెట్టారు. ప్రధాన సాహితీవేదికకు ఈనాడు అధినేత దివంగత రామోజీరావు పేరు పెట్టారు. విద్యార్థుల కార్యక్రమాలు జరిగే ప్రతిభా వేదికకు దివంగత పారిశ్రామిక వేత్త రతన్ టాటాపేరు పెట్టారు. ఈ పుస్తక మహోత్సవం 2వ తేదీనుంచి 12వ తేదీ వరకు జరుగనున్నాయి. అయితే ఈ బుక్ ఫెస్టివల్‌లో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కోటి రూపాయలు అయిన ఇవ్వడానికి వెనుకాడను కానీ నా దగ్గర పుస్తకాలు ఉన్న ఇవ్వడానికి ఆలోచిస్తాను. పుస్తకాన్ని ఇవ్వాలి అంటే నా సంపదను ఇచ్చినట్లే అని నాకు అనిపిస్తుంది. కర్ణుడు కవచ కుండలాలను కోసేస్తే ఎలా బాధ పడుతాడో తెలీదు కానీ.. నా పుస్తకం ఇవ్వాలంటే కింద, మీద పడిపోతాను అంత మమకారం పుస్తకాలు అంటే అని పవన్ చెప్పుకోచ్చాడు. పుస్తక పఠనం లేకపోతే నేను ఏలా ఉండేవాడినో అనిపిస్తది. నేను ఇంటర్ కూడా ఎందుకు ఆపేశాను అంటే నేను కోరుకుంటున్న చదువు పుస్తకాల్లో, క్లాస్ రూంలో లేదు అందుకే ఇంటర్ ఆపేశాను. రవీంద్రనాథ్ ఠాగూర్ స్కూలుకి వెళ్లకుండా ఇంట్లోనే కూర్చొని చదువుకున్నాడు.. నేను ఠాగూర్ గారి ప్రేరణతో ఆయన లాగే చెట్లు, మొక్కలు చూస్తూ పుస్తకాలు పెట్టుకొని ఉండిపోయాను అంటూ పవన్ కళ్యాణ్ చెప్పుకోచ్చాడు.

# డిఫరెంట్ అవతారాల్లో రాంచరణ్ : డైరెక్టర్ శంకర్



గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్ పోషిస్తున్న ఈ మూవీ జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్‌లో భాగంగా గేమ్ ఛేంజర్ ట్రైలర్‌ను లాంచ్ చేయగా నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో దూసుకెళ్తోంది. కాగా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో శంకర్ మాట్లాడిన మాటలు అందరిలో క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఇది అంటున్నారు.. కాదు.. రామ నవమి అని అన్నాడు శంకర్. అందరూ సంక్రాంతి ముందుందని అనుకుంటున్నారు. కానీ అది రామ్ నవమి కాబోతోందంటూ సినిమా ఎలా ఉండబోతుందో శంకర్ హింట్ ఇచ్చేశాడు. ఈవెంట్‌లో శంకర్ మాట్లాడుతూ.. సినిమాలో రాంచరణ్ అద్భుతంగా నటించాడు. సినిమాలో మీరు స్టార్‌ను కాదు.. పాత్రను మాత్రమే చూస్తారు. రాంచరణ్ స్క్రీన్ ప్రెజెన్స్ కోసమే జనాలు థియేటర్లకు వస్తారని భావిస్తున్నాను. చరణ్ ప్రతీ ఫ్రేమ్‌లోనూ అద్భుతంగా కనిపిస్తున్నాడు. రాంచరణ్ డిఫరెంట్ అవతారాల్లో కనిపించనున్నాడు. గేమ్‌ఛేంజర్‌లో ఐఎఎస్ పాత్ర కోసం గడ్డం లేని చిన్న హెయిర్‌స్టైల్‌ని కోరుకున్నాము. నేను అడిగిన ప్రతీ విషయాన్ని చేయడానికి చరణ్ ఒప్పుకున్నాడు. ఇక అప్పన్న పాత్ర గేమ్ ఛేంజర్‌కు గుండెకాయ లాంటిది. సినిమా అంతా ఆంధ్రా సంస్కృతి ఉండేలా చూసుకున్నాం. ఆంధ్రా సంస్కృతిని తెరపైకి తీసుకురావడంలో ఆర్ట్ డైరెక్షన్ టీమ్ అద్భుతంగా పని చేసింది. రేసీ స్క్రీన్‌ప్లేతో ఈ సినిమా ఉంటుందని చెప్పుకొచ్చాడు. కడుపునిండా వంద ముద్దలు తిన్న ఏనుగు ఒక ముద్ద వదిలిపెడితే పెద్దగా దానికొచ్చే నష్టమేం లేదు. కానీ అది లక్ష చీమలకు ఆహారం నేను మిమ్మల్ని అడిగేది కూడా కేవలం ఆ ఒక్క ముద్ద మాత్రమే.. మా పార్టీ సేవ చేయడానికే కానీ సంపాదించడానికి కాదంటూ ట్రైలర్‌లో వచ్చే డైలాగ్స్ అందరినీ ఆలోచింపజేసేలా సాగుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి.

# మా నాన్న వల్ల నరకం చూశా: ఖుష్బూ



తన తండ్రి లైంగికంగా వేధించాడని ఎన్నో సందర్భాల్లో చెప్పుకొచ్చారు నటి జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు ఖుష్బూ. తాజాగా ఇదే విషయంపై మరోసారి ఘాటుగా స్పందించారు. తండ్రి వల్ల తన కుటుంబంలో ఎన్నో సమస్యలు చూసిందని అన్నారు. "చిన్నతనంలోనే నేను లైంగిక దాడిని ఎదుర్కొన్నా. నా తండ్రే నాపై ఈ దారుణానికి పాల్పడ్డాడు. నా తల్లి, సోదరులను చిత్రహింసలు పెట్టేవాడు. బెల్టు, చెప్పులు, కర్ర.. ఇలా చేతికి ఏది దొరికితే దానితో కొట్టేవాడు. అమ్మను మరీ దారుణంగా హింసించేవాడు. ఆమె తలను గోడకు కొట్టేవాడు. చిన్నతనంలోనే నేను ఇలాంటి దారుణమైన వేధింపులు చూశా. నాపై జరుగుతున్న దాడి గురించి బయటకు చెబితే వాళ్లను ఇంకెంత నరకయాతనకు గురి చేస్తాడోనని భయపడేదాన్ని.. అందుకే మొదట్లో ఏమీ మాట్లాడలేక ఎన్నో దారుణాలు భరించా. చెన్నైకు వచ్చి నా కాళ్లపై నేను నిలబడిన తర్వాత నాలో ఆత్మస్థైర్యం పెరిగింది. ఆ తర్వాతే ఆయనకు ఎదురు తిరగడం మొదలుపెట్టాను. దాన్ని ఆయన తట్టుకోలేకపోయాడు. షూట్‌కు వచ్చి అందరిముందు నన్ను బాగా కొట్టేవాడు. ఉబిన్ అనే ఒక హెయిర్‌డ్రెస్సర్ నాకెంతో సాయం చేసింది. నాతో ఆయన ప్రవర్తన సరిగ్గా లేదని ఆమె గుర్తించింది. ఆమె నాకు ధైర్యం చెప్పింది. అలా మొదటిసారి 14 ఏళ్ల వయసు ఉన్నప్పుడు లైంగిక వేధింపులు గురించి బయటకు వచ్చి మాట్లాడా. ఆ తర్వాత ఆయన మమ్మల్ని వదిలేసి వెళ్లిపోయాడు. ఎక్కడికి వెళ్లాడో మాకు తెలియదు. నేను కనుక్కోవాలనుకోలేదు. ఆ తర్వాత ఎప్పుడూ ఆయన్ని కలవలేదు. గతేడాది ఆయన మరణించాడని తెలిసినవాళ్లు చెప్పారు" అని ఖుష్బూ అన్నారు.

# మగాళ్లు శృంగారం చేయకండి

## - చిన్మయి శ్రీపాద

చిన్మయి శ్రీపాద.. ఈ పేరు అంటేనే కొంతమందికి హడల్, మరికొందరికి కోపం, చిరాకు ఇంకొందరికి ప్రేమ, అభిమానం. ఈ అభిప్రాయాలన్ని కేవలం ఆమె కళ సృజనాత్మకత గురించి మాత్రమే కాదు. ఆమె తనకంటూ ఒక అభిప్రాయం, స్టాండ్, పర్సనాలిటీని క్రియేట్ చేసుకున్నాక చాలా మందికి కంటి మీద నిద్ర లేకుండా చేస్తోంది. బహిరంగంగాను, సోషల్ మీడియా ద్వారాను ఆమె సొసైటీలో మహిళలు పేస్ చేస్తున్న సమస్యలపై పోరాటం చేస్తుంటుంది. తాజాగా ఓ నెటిజన్ చేసిన ట్వీట్ కి దిమ్మదిరిగిపోయే కౌంటర్ ఇచ్చి మరోసారి వార్తల్లో నిలిచింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. 2024 సంవత్సరం పూర్తికావడంతో చాలా సంస్థలు వాళ్ళ సేల్స్, అచీవ్ మెంట్స్ తదితర అంశాలని షేర్ చేశాయి. ఈ నేపథ్యంలోనే.. ప్రముఖ హోమ్ డెలివరీ గ్రోసరీస్ సంస్థ బ్లింక్ ఇట్ సీఈఓ ఒక్క రోజులోనే తమ యాప్ ద్వారా లక్షకు పైగా కండోమ్స్ సేల్ చేసినట్లు ట్వీట్ చేశారు. ఈ క్రమంలోనే ఓ నెటిజెన్.. ఇలా అయితే వర్జిన్ అమ్మాయిలు భార్యలుగా దొరకడం కష్టమే.. అంటూ ట్వీట్ చేశాడు. దీనికి చిన్మయి స్పందిస్తూ.. "మగాళ్లు పెళ్ళికి ముందు అమ్మాయిలతో శృంగారం చేయడం ఆపండి. మీ అన్నదమ్ముల్ని, ఫ్రెండ్స్ ని పెళ్లి అయ్యేదాకా అలాంటి పని చేయొద్దని చెప్పండి" అంటూ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. దీంతో ఈ వార్త తెగ వైరల్ అవుతోంది. మీటూ మూవ్‌మెంట్‌లో భాగంగా ప్రముఖ తమిళ గేయ రచయిత వైరముత్తు, పలువురు ఇండస్ట్రీకి చెందిన ప్రముఖులపై ఆమె సంచలన కామెంట్స్ చేశారు. ఎందరో మహిళలలకు ఆమె అండగా నిలుస్తూ పోరాటం చేస్తున్నారు.



# నాన్న అలా అంటాడనుకోలేదు


## - కీర్తిసురేష్



హీరోయిన్ కీర్తి సురేశ్ ఇటీవల తన చిరకాల మిత్రుడు ఆంటోనిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో వీరిద్దరి పెళ్లి జరిగింది. 15 ఏళ్ల ప్రేమకథను రోజుకో ఎపిసోడ్‌లాగా కీర్తి పంచుకుంటున్నారు. బేబీజాన్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి విశేషాలను పంచుకున్నారు. ముఖ్యంగా క్రిస్టియన్ పద్ధతి గురించి మాట్లాడుతూ.. ఆంటోనీ కుటుంబ ఆచారాలకు అనుగుణంగా ఆ సంప్రదాయం లో పెళ్లి చేసుకున్నామన్నారు. "క్రిస్టియన్ సంప్రదాయంలోనూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాక మా నాన్నతో మాట్లాడాను. 'నాన్నా.. ఈ సంప్రదాయం ప్రకారం వధువును ఆమె తండ్రి పెళ్లి వేదిక పైకి తీసుకురావాలి. నా కోసం మీరు కూడా ఆ విధంగా చేస్తారా?' అని అడిగా. 'తప్పకుండా చేస్తాను. మనం రెండు సంప్రదాయాల్లో వివాహం జరుపుతున్నాం. కాబట్టి నేను కూడా ఆ పద్ధతులు పాటిస్తాను' అని ఆయన బదులిచ్చారు. ఆ మాట నాకెంతో సంతోషాన్ని ఇచ్చింది. నేను చెప్పిన దానికి ఆయన అంగీకరిస్తారని అసలు ఊహించలేదు. కానీ ఆయన నా కోసం ఆ విధంగా చేయడం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది" అని కీర్తి సురేశ్ తెలిపారు. ఇటీవల బేబీజాన్ ఈవెంట్‌కు వెళ్లిన ఆమె పసుపుతాడు (మంగళసూత్రం)తో హాజరు కావడంపై ఆమె స్పందించారు. "దక్షిణాదిలో ఒక సంప్రదాయం ఉంది. పెళ్లి సమయంలో వధువు మెడలో వరుడు పసుపుతాడు కడతాడు. దానిని మేమెంతో పవిత్రంగా భావిస్తాం. పెళ్లైన కొన్ని రోజులకు ఒక మంచి ముహూర్తం చూసి మంగళ సూత్రాలను బంగారు చైన్‌లోకి మార్చుకుంటాం. జనవరి చివరివరకూ మంచి రోజులు లేవు. అప్పటివరకూ నేను ఎక్కడికి వెళ్లినా పసుపు తాడు తో కనిపిస్తాను" అని తెలిపారు. ఆంటోనీ, కీర్తి 15 ఏళ్లగా ప్రేమలో ఉన్నారు. కీర్తి కంటే అతను ఏడేళ్ల పెద్దవాడు. అందరిలాగే రిలేషన్‌లో ఉన్నప్పుడు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నామని కీర్తి చెప్పారు. కొవిడ్ సమయంలో కలిసి ఉన్నామని, 2022లో పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నామని కీర్తి అన్నారు. పెద్దల అంగీకారంతో ఈ జంట డిసెంబర్‌లో వివాహబంధంలోకి అడుగుపెట్టింది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో గోవాలో పెళ్లి జరిగింది.

## 12 ఏళ్లకు థియోటర్లలోకి విశాల్ సినిమా

తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విశాల్. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న విశాల్‌కు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి బయటకు వచ్చింది. విశాల్ నటించిన చిత్రాల్లో ఒకటి మదగజరాజ. యాక్షన్ కామెడీ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రాన్ని సుందర్ సీ డైరెక్ట్ చేశాడు. అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. సంతానం, సోనూసూద్ కీలక పాత్రల్లో నటించారు. 2013 పొంగళ్ కానుకగా జనవరిలోనే విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలతో వాయిదా పడ్డది. 12 ఏండ్ల లాంగ్ గ్యాప్ తర్వాత థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయింది. జెమినీ ఫిల్మ్ సర్క్యూట్ తెరకెక్కించిన ఈ చిత్రం జనవరి 12న గ్రాండ్‌గా విడుదల కానుంది. అజిత్‌కుమార్ నటించిన విదాముయార్చి సంక్రాంతి బరిలో నుంచి తప్పుకోవడంతో విశాల్ టీం ఈ నిర్ణయం తీసుకుందట. ఈ చిత్రానికి విజయ్ ఆంటోనీ సంగీతం అందించాడు. మరి దశాబ్ధం తర్వాత థియేటర్లలోకి వస్తున్న ఈ సినిమాకు ఎలాంటి స్పందన వస్తుందనేది చూడాలి.



# బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబు

- క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళిక ఉందని వెల్లడి
- క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు



**హైదరాబాద్,జనవరి3(వెలుతురు):**
తమ ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్తుందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడానికి స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటుకు సంకల్పించారని చెప్పారు. గ్రామీణ ప్రతిభను వెలికి తీయడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలు తయారు చేస్తున్నామని చెప్పారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా మంత్రి శ్రీధర్ బాబును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబును భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పు÷-లలెల గోపీచంద్, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బ్యాడ్మింటన్‌ను ప్రోత్సహించాలని పు÷-లలెల గోపీచంద్ అకాడమీ ఏర్పాటు చేశారని చెప్పారు. అనేకమంది క్రీడాకారులను తయారు చేసిన ఘనత గోపీచంద్ అకాడమీది అని తెలిపారు. బ్యాడ్మింటన్ ప్రోత్సాహానికి కూడా తాము ప్లాన్ చేస్తున్నామని తెలిపారు. ఈ నెల 3వ తేదీనుంచి 10వ తేదీవరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంకింగ్ టోర్నమెంట్ జరుగుతుందని వివరించారు. గచ్చిబౌలి స్టేడియంలో ఈ టోర్నమెంట్ జరుగుగుందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. దేశంలో బ్యాడ్మింటన్‌కు మంచి గ్రోత్ ఉందని.. వచ్చే ఏడాది నుంచి అంతర్జాతీయ టోర్నమెంట్లు నిర్వహిస్తామని భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పు÷-లలెల గోపీచంద్ తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో అండర్ 19 ఆల్ ఇండియా జూనియర్, ర్యాంకింగ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ బ్రోచర్‌ను మంత్రి శ్రీధర్ బాబు లాంచ్ చేశారు. ఈ సందర్భంగా పు÷-లలెల గోపీచంద్ మాట్లాడారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్‌కు మంత్రి శ్రీధర్ బాబు ప్రెసిడెంట్ అయ్యాక మొదటిసారి కలిశామని అన్నారు. ఈరోజు నుంచి జనవరి 10వ తేదీ వరకు ఆల్ ఇండియా జూనియర్ ర్యాంక్ టోర్నమెంట్ జరుగుతుందని తెలిపారు. 7వ తేదీన మంత్రి శ్రీధర్ బాబు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. స్పోర్ట్స్ యూనివర్సిటీ పెట్టాలనే నిర్ణయం మంచిదని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే క్రీడాకారులకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవసరమని చెప్పారు. క్రీడాకారులకు ఉద్యోగాలు, ప్రోత్సాహకాలు ఇస్తే బాగుంటుందని అన్నారు. స్పోర్ట్స్‌పై విధిస్తున్న జీఎస్టీ తీసివేస్తే బాగుంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీఎస్టీ తీసివేస్తే క్రీడాకారుల తయారీకి ప్రోత్సహించినట్లుగా ఉంటుందని పుల్లెల గోపిచంద్ పేర్కొన్నారు.

# విమానాశ్రయాల విస్తరణపై దృష్టి

- అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష



**అమరావతి,జనవరి3(వెలుతురు):**
రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న విమానాశ్రయాలతో పాటు కొత్తగా నిర్మిస్తున్న విమానాశ్రయాలను త్వరగా పూర్తి చేయాల్సి ఉందని సిఎం చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎయిర్‌పోర్ట్‌ల విస్తరణపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు.. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న విమానాశ్రయాలతో పాటు కొత్తగా నిర్మిస్తున్న విమానాశ్రయాలకు సంబంధించి ఈ సమావేశంలో చర్చ జరిగింది.. కుప్పం ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి పరిస్థితిపై చంద్రబాబు నాయుడు.. అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.. ఇక, అనకాపల్లి జిల్లా నక్కపల్లి ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు జరుగుతోందన్నారు సీఎం చంద్రబాబు.. ఈ ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్‌పై దృష్టి పెట్టాలని సూచించారు.. అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నంకు దగ్గరలో ఈ ఎయిర్‌పోర్ట్ ఉండే విధంగా ఏర్పాటు జరగాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. మరోవైపు.. రాష్ట్రంలో మెట్రో రైల్ ప్రాజెక్టులపై గురువారం రోజు సీఎం చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించిన విషయం విదితమే.. ఏపీ పునర్విభజన చట్టంలో కూడా రాష్ట్రానికి మెట్రో ప్రాజెక్టు ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసిన సీఎం.. ఏపీ పునర్విభజన చట్ట ప్రకారం అయినా.. లేకపోతే 2017 మెట్రో పాలసీ ద్వారానైనా కేంద్ర ప్రభుత్వం ఈ మెట్రో రైలు ప్రాజెక్టులకు సాయం చేయాలని విషయాన్ని వెల్లడించారు.. విశాఖ, విజయవాడ లో చేపట్టే మెట్రో ప్రాజెక్టుల్లో డబుల్ డెక్కర్ విధానం అమలు చేయబోతున్నట్లు పేర్కొన్నారు సీఎం. విశాఖలో మొదటి దశలో చేపట్టే మధురవాడ నుంచి తాడిచెట్లపాలెం వరకు 15 కిలోమీటర్ల మార్గంలో.. గాజువాక నుంచి విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ వరకు 4 కిలోమీటర్ల పాటు డబుల్ డెక్కర్ మోడల్‌లో మెట్రో రైలు నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు.. విజయవాడలో రామవరప్పాడు రింగ్ నుంచి నిడమానూరు వరకు 4.7 కిలోమీటర్ల డబుల్ డెక్కర్ విధానంలో మెట్రో నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు.

# హోం సెక్రటరీ రవిగుప్తాతో దిల్ రాజ్ భేటీ




**హైదరాబాద్,జనవరి3(వెలుతురు):**
టాలీవుడ్ అగ్ర నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్ రాజు శుక్రవారం తెలంగాణ హోం శాఖ స్పెషల్ సెక్రటరీ రవి గుప్తాను కలిశారు. ఈ సమావేశంలో ఇండస్ట్రీ డెవలప్మెంట్ కోసం తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రోగ్రామ్స్ గురించి మాట్లాడినట్లు తెలిసింది. అలాగే థియేటర్ల లైసెన్స్‌ల పునరుద్ధరణ ప్రక్రియ సులువుగా అయ్యేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. మరోవైపు సంధ్య థియేటర్ తొక్కిసలాట వివాదం కారణంగా తెలంగాణ ప్రభుత్వం బెనిఫిట్ షోలను రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే సంక్రాంతికి మూడు పెద్ద సినిమాలు 'గేమ్ ఛేంజర్', 'డాకు మహారాజ్', 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలు రిలీజ్ కానున్నాయి. ఇందులో రెండు సినిమాలకి దిల్ రాజు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే టికెట్ రేట్ల పెంపు, బెనిఫిట్ షోల అనుమతి, భద్రతా చర్యలు తదితర అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. దిల్ రాజుతో పాటు తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు సునీల్ నారంగ్, పలువురు ఎగ్జిబిటర్లు హాజరయ్యారు.

# మొదలైన హైదరాబాద్ ఎగ్జిబిషన్

- ప్రారంభించిన మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం



**హైదరాబాద్,జనవరి3(వెలుతురు):**
హైదరాబాద్ నాంపల్లిలో నుమాయిష్ సందడి మొదలైంది. ఏటా ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే 84వ అఖిల భారత వస్తు పారిశ్రామిక ప్రదర్శనశాలను రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ తదితరులు శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. 1938లో నిజాం కాలంలో మొదలైన నుమాయిష్‌కు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ నలుమూలల నుంచి సందర్శకులు వస్తారు. సందర్శకుల సౌకర్యార్థం ఎగ్జిబిషన్ సొసైటీ గాంధీభవన్, అజంతా, గోషామహల్ గేట్‌లను అందుబాటులో ఉంచింది. సీసీ కెమెరాలు, భద్రతా బలగాలతో పాటు.. సందర్శకులు మైదానంలో తిరిగేందుకు ఏర్పాట్లు చేశారు. జమ్మూకశ్మీర్ డ్రై ఫ్రూట్స్, హ్యాండ్ క్రాఫ్ట్స్, ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ నుంచి హస్తకళ వస్తువులు ప్రదర్శనలో ఉంటాయి. దేశంలోని అత్యుత్తమ బ్రాండ్ల ఎలక్ట్రానిక్ వస్తువులతో పాటు అన్ని రకాల స్టాల్స్ అందుబాటులో ఉంటాయి. రోజూ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10.30 గంటల వరకు, వారాంతాలు, సెలవు రోజుల్లో రాత్రి 11 గంటల వరకు ప్రదర్శన కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

# కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల సమ్మె విరమణ

- సమస్యలపై టీచర్లతో మంత్రి సీతక్క చర్చలు సఫలం
- నేటి నుంచి విధుల్లో చేరుతామని అధ్యాపకుల వెల్లడి

**హైదరాబాద్,జనవరి3(వెలుతురు):**
గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లతో మంత్రి సీతక్క చర్చలు సఫలం అయ్యాయి. మంత్రి సీతక్క విజ్ఞప్తి మేరకు సమ్మె విరమిస్తున్నట్లు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు. శనివారం నుంచి విధుల్లో చేరుతున్నట్లుగా కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు. ఉద్యోగ క్రమబద్ధీకరణ, మినిమం టైం స్కేల్ మినహా అన్ని డిమాండ్లకు సానుకూలంగా ప్రభుత్వం స్పందించింది. ప్రతినెలా ఐదో తేదీ లోపు జీతాలు, మహిళా టీచర్లకు 108 రోజుల ప్రసూతి సెలవులు, డెత్ బెనిఫిట్స్ మంజూరు చేస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు.గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల సమస్యలపై మంత్రి సీతక్క చర్చించారు. కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ల ప్రతినిధులతో మంత్రి సీతక్క సచివాలయంలోని తన పేషీలో శుక్రవారం భేటీ అయ్యారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్కతో పాటు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి శరత్, అడిషనల్ డైరెక్టర్ సర్వేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఉద్యోగ ప్రతీకరణ మినిమం టైం స్కేల్ డిమాండ్లపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి మరోసారి సమావేశం అవుదామని మంత్రి సీతక్క చెప్పారు. మంత్రి సీతక్కతో సమ్మె విరమిస్తున్నట్లు కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్లు ప్రకటించారు.'మీరు మారండి.. సమాజాన్ని మార్చుదాం.. చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దుదాం' అని డీడబ్ల్యూలకు మంత్రి సీతక్క ఉద్బోధించారు. ప్రతి అంగన్వాడి కేంద్రాలకు బెల్స్ ప్రొవైడ్ చేయాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయానికి బడి గంట మోగించిన తరహాలోనే అంగన్వాడీ కేంద్రాల్లో ఉదయం 9 గంటలకు బెల్ మోగించాలని అన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లా సంక్షేమ అధికారులు టీచర్లు ఆయాలతో సమావేశాలు నిర్వహించి లోటుపాట్లపై నివేదికలు సమర్పించాలని అన్నారు. ఎక్కడ లోపాలు లేకుండా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా అంగన్వాడీ కేంద్రాలను తీర్చిదిద్దాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు కార్పొరేట్ ప్లే స్కూళ్లను మించిపోయేలా పని చేయాలన్నారు. ప్రైవేట్ స్కూళ్లలో ఎల్కేజీ యూకేజీకి లక్షలు వసూలు చేస్తున్నారని అన్నారు. అందుకే అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ పాఠాలను బోధిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు.

# లద్దాఖ్‌లోని సరిహద్దుల్లో చైనా స్థావరాలు

- తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన భారత్



**న్యూఢిల్లీ,జనవరి3(వెలుతురు):**
లద్దాఖ్‌లోని సరిహద్దు ప్రాంతంలో చైనా రెండు స్థావరాలను ఏర్పాటు చేయడంపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ ప్రాంతంలో చైనా ఆక్రమణలను ఎన్నడూ అంగీకరించబోమని స్పష్టం చేసింది. ఇటువంటి చట్ట విరుద్ధ, బలవంతపు ఆక్రమణలు చేయడం వల్ల వాటికి చట్టబద్ధత కల్పించినట్లు కాదని పేర్కొంది. ఇదే అంశంపై దౌత్యమార్గాల ద్వారా చైనాకు తమ నిరసన వ్యక్తం చేసినట్లు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. 'చైనాలోని హోటాన్ ప్రాంతంలో కొత్తగా రెండు కౌంటీల నిర్మాణానికి సంబంధించిన ప్రకటన చూశాం. ఈ కౌంటీల్లో కొంత భాగం లద్దాఖ్ పరిధిలోకి వస్తుంది. ఈ ప్రాంతంలో భారత భూభాగాన్ని చైనా ఆక్రమించడాన్ని ఎన్నడూ అంగీకరించం. ఈ కొత్త కౌంటీల ఏర్పాటు అనేది ఈ ప్రాంతంలో భారత్‌కు దీర్ఘకాలంగా, స్థిరంగా ఉన్న సార్వభౌమాధికారంపై ఎటువంటి ప్రభావం చూపదు. ఇలా చట్టవిరుద్ధమైన, బలవంతపు ఆక్రమణలతో చట్టబద్ధత లభించదని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ వెల్లడించారు. టిబెట్‌లో బ్రహ్మపుత్ర నదిపై చైనా భారీ డామ్‌ను నిర్మించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో భారత్ తొలిసారి స్పందించింది. దీనిపై పర్యవేక్షణ కొనసాగిస్తామని, తమ దేశ ప్రయోజనాలను కాపాడుకునేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపింది. ఎగువ ప్రాంతాల్లో నిర్మించే ప్రాజెక్టుల వల్ల దిగువన ఉన్న ప్రాంతాలకు హాని కలగకుండా చూసుకోవాలని చైనాకు సూచించింది. ఈ అంశంలో పారదర్శకతతోపాటు దిగువ దేశాలతో సంప్రదింపులు జరపాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది.బ్రహ్మపుత్రను టిబెట్‌లో యార్లంగ్ జాంగ్పో అంటారు. దీనిపై 13,700 కోట్ల డాలర్ల వ్యయంతో బృహత్తర డామ్‌ను నిర్మించాలని చైనా ఇటీవల నిర్ణయించింది. హిమాలయాల్లో టిబెట్ నుంచి అరుణాచల్‌ప్రదేశ్‌కు వంపు తిరిగే చోట బ్రహ్మపుత్రపై ఈ డ్యామ్‌ను నిర్మిస్తారు. దీనివల్ల అరుణాచల్‌తోపాటు అస్సాం రాష్ట్రాలపై ప్రతికూల ప్రభావం పడుతుందనే ఆందోళనలు ఉన్నాయి. రెండు దేశాల మధ్య సంఘర్షణ సంభవిస్తే చైనా ఈ డ్యామ్ నుంచి ఒక్కసారిగా భారీ పరిమాణంలో నీటిని విడుదలచేస్తే అక్కడి భూభాగాలను ముంచెత్తేపోయే ప్రమాదం ఉందని భారత్ ఆందోళన చెందుతోంది.

# పింఛన్‌దారులకు ఈపీఎఫ్‌ఓ గుడ్‌న్యూస్

- ఏ బ్యాంక్ నుంచైనా పెన్షన్ పొందేలా చర్యలు

**న్యూఢిల్లీ,జనవరి3(వెలుతురు):**
ఈపీఎస్ పింఛన్‌దారులకు ఈపీఎఫ్‌ఓ గుడ్‌న్యూస్ చెప్పింది. దేశంలోని ఎక్కడి నుంచైనా, ఏ బ్యాంక్ నుంచైనా పెన్షన్ తీసుకునేందుకు వీలు కల్పించింది. ఇందుకోసం తీసుకొచ్చిన సెంట్రలైజ్డ్ పెన్షన్ పేమెంట్ సిస్టమ్‌నుదేశంలోని అన్ని ప్రాంతీయ కార్యాలయాలకు విస్తరించినట్లు కార్మిక మంత్రిత్వశాఖ తెలిపింది. దీనివల్ల 68 లక్షల మంది పెన్షనర్లకు ప్రయోజనకరమని పేర్కొంది. ప్రస్తుతం పెన్షన్ పంపిణీ వ్యవస్థలో డీసెంట్రలైజ్డ్ వ్యవస్థ ఉంది. దీని వల్ల ప్రస్తుతం ఈపీఎఫ్‌ఓ జోనల్/ప్రాంతీయ కార్యాలయాలు కేవలం 3-4 బ్యాంకులతో మాత్రమే ఒప్పందాలు కలిగి ఉన్నాయి. దీంతో పింఛను ప్రారంభ సమయంలో పింఛనుదారులు ధ్రువీకరణ కోసం సంబంధిత బ్యాంక్‌కు వెళ్లాల్సిన అవసరం ఉంటుంది. కొత్తగా తీసుకొచ్చిన సెంట్రలైజ్డ్ విధానం వల్ల బ్రాంచ్‌ను సందర్శించాల్సిన అవసరం తప్పింది. అంతేకాదు పింఛన్ విడుదలైన వెంటనే ఆ మొత్తం ఖాతాలో జమ అవుతుంది. సెంట్రలైజ్డ్ వ్యవస్థ వల్ల పెన్షనర్లు దేశంలోని ఏ ప్రాంతానికి మారినా ఇబ్బంది ఉండదు. ఒక ఆఫీసు నుంచి ఇంకో ఆఫీసుకు పెన్షన్ పేమెంట్ ఆర్డర్‌ను బదిలీ చేయాల్సిన అవసరం లేదని కార్మిక శాఖ తెలిపింది. ఏ బ్యాంక్‌కు చెందిన ఏ శాఖ నుంచైనా పింఛన్ పొందే వీలుంటుందని తెలిపింది. ముఖ్యంగా రిటైర్మెంట్ తర్వాత సొంత ప్రాంతాలకు తరలివెళ్లే వారికి సెంట్రలైజ్డ్ వ్యవస్థ ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొంది. తొలుత అక్టోబర్‌లో దీన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించారు. నవంబర్‌లో రెండో దశ పైలట్ ప్రాజెక్ట్ చేపట్టారు. జనవరి 1 నుంచి పూర్తి స్థాయిలో దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు.

# మహిళా సాధికారతలో సావిత్రీబాయి పూలే మార్గదర్శి: మోడీ

**న్యూఢిల్లీ,జనవరి3(వెలుతురు):**
మహిళా సాధికారతలో సావిత్రీబాయి పూలే మార్గదర్శి అని ప్రధాని మోడీ పేర్కొన్నారు. శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమెకు ప్రధాని నివాళులర్పించారు. ఆమె విద్య, సామాజిక సంస్కరణల రంగంలో అగ్రగామి, మహిళా సాధికారతలో మార్గదర్శి అని ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలను అందించడంలో మాకు ఆమె స్ఫూర్తిగా నిలుస్తారని అన్నారు. 1831లో మహారాష్ట్రలో జన్మించిన ఆమె సంఘసంస్కర్త జ్యోతీరావు పూలేను వివాహం చేసుకున్న తర్వాత మహిళల కోసం ప్రత్యేకంగా పాఠశాలను ప్రారంభించారు. మహిళలకు విద్యను అందించడంలో విశేష కృషి చేశారు. భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా నిలిచారు.

# తెలంగాణ పోలీస్ శాఖలో చేరిన క్రీడాకారులు

- నిఖత్ జరీన్, మహ్మద్ సిరాజ్‌ల చేరిక




**హైదరాబాద్,జనవరి3(వెలుతురు):**
ఇద్దరు అంతర్జాతీయ క్రీడాకారులు టిజిఎస్‌పిలో చేరారని డిజిపి జితేందర్ తెలిపారు. ఒకరు నిఖత్ జరీన్, మరొకరు మహమ్మద్ సిరాజ్ అని తెలిపారు. యూసఫ్‌గూడలోని బెటాలియంలో పాసింగ్ అవుట్ పరేడ్‌లో 549 మంది కానిస్టేబుళ్లు పాల్గొన్నారు. పాసింగ్ అవుట్ పరేడ్‌కు ముఖ్య అతిథిగా హాజరైన డిజిపి జితేందర్ ప్రసంగించారు. నిఖత్, సిరాజ్ సాయంతో ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశామని, అంతర్జాతీయ క్రీడాకారుల్ని తయారు చేసేలా టిజిఎస్‌పిని ÷ఖర్చిదిద్దుతామని డిజిపి స్పష్టం చేశారు. తెలంగాణ పోలీస్ యూనిఫాం ధరించడం గర్వంగా ఉందని ప్రముఖ బాక్సర్ నిఖత్ జరీన్ తెలిపారు. పోలీస్ అవుట్ పరేడ్‌లో నిఖత్ జరీనా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పోలీస్ ఉద్యోగం రావడంతో తన కల నెరవేరిందని, టిజిఎస్‌పిలో బాక్సింగ్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తామని డిజిపి జితేందర్ చెప్పారని, బాక్సింగ్ శిక్షణ కేంద్రంలో తన వంత పాత్ర పోషిస్తామన్నారు. అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని నిఖత్ జరీన్ స్పష్టం చేశారు.

# చైనాలో మరో వైరస్ వ్యాప్తి

- ఆస్పత్రులకు క్యూ కట్టిన జనం



**న్యూఢిల్లీ,జనవరి3(వెలుతురు):**
చైనాలో మరో వైరస్ వ్యాప్తి చెందుతోందని, ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రుల ఎదుట క్యూ కట్టారంటూ వస్తోన్న వార్తలు మరోసారి ప్రపంచాన్ని వణికిస్తున్నాయి. 2001లోనే గుర్తించిన హ్యూమన్ మెటానిమోవైరస్... ప్రస్తుతం డ్రాగన్ దేశంలో వెలుగు చూస్తోన్న కేసులకు ఓ కారణం. చైనా ఉత్తర ప్రాంతంలో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. ఆసియా దేశాలు కూడా దీనిపై దృష్టిసారించాయి. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువని అంటున్నారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com